19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

శనివారం 22 నవంబరు 2025

పేజీలు 8

# మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

- వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఆర్థిక చేయూత
- వేటకు వెళ్లే మత్స్యకారులకు భీమా సౌకర్యం
- మల్లవరప్పాడులో ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు
- చెరువులో చేపపిల్లలను వదిలిన మంత్రి డాక్టర్ స్వామి





టంగుటూరు, మేజర్‌న్యూస్: మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి టంగుటూరు మండలం తూర్పు నాయుడు పాలెం, మల్లవరప్పాడు చెరువుల్లో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రిజర్వాయర్లు, ట్యాంకులు, చెరువుల్లో 7 లక్షల చేపపిల్లలను వదలనున్నట్లు చెప్పారు. ఈ ఏడాది మంచి వర్షాలు కురిశాయని రిజర్వాయర్లు, ట్యాంకుల్లో పూర్తి స్థాయిలో నీరు చేరిందన్నారు. చేప పిల్లల పెంపకం వల్ల మత్స్యకార సొసైటీలకు, గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరడంతో పాటు మత్స్యకారుల జీవనోపాధిని పెరుగుతుందన్నారు. సబ్సిడీతో వలలు, మోటార్ బోట్లు అందజేయడంతో పాటు మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 8లో



## సీఎం దృష్టికి ఒంగోలు సమస్యలు

**ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధికి నిధులివ్వండి**

**పోతురాజుకాలువ, నల్లవాగు అభివృద్ధికి సహకరించాలి**

**సీఎం చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతి సచివాలయంలో శుక్రవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు నియోజకవర్గంలోని పలు సమస్యలు, అభివృద్ధి పనుల గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా పోతురాజుకాలువ, నల్లవాగు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, కొత్తపట్నం బీచ్ రోడ్డుకు నిధులు కేటాయించాలని కోరారు. కార్పొరేషన్‌కు రావాల్సిన నిధులు త్వరగా మంజూరు చేయాలని కోరారు. సీఎం సానుకూలంగా స్పందించి జిల్లా, నియోజకవర్గ అభివృద్ధి తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారని తెలిపారు.

# వదిలే ప్రసక్తే లేదు




**'మెప్మా'లో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తప్పవు**

**కమిటీ ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం**

**ప్రజలకు అన్ని విషయాలు త్వరలో తెలియజేస్తాం**

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు వెల్లడి**

సూర్యప్రతినిధి, ఒంగోలు

'పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో జరిగిన అవినీతిలో రిసోర్సు పర్సన్‌లున్నా... ఉద్యోగులున్నా.. కార్పొరేటర్లున్నా... ఎమ్మెల్యేలున్నా... ఎంపీలున్నా... ఎవరినీ వదిలే ప్రసక్తే లేదు. అవినీతిక పాల్పడిన వారిపై చర్యలు తప్పవు' అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు స్పష్టం చేశారు. మెప్మాలో జరిగిన అవినీతి గురించి ఎమ్మెల్యే శుక్రవారం ఒంగోలులో మీడియాతో మాట్లాడారు. మెప్మాలో జరిగిన అవినీతిని పూర్తి స్థాయిలో బయటకు తీస్తామని చెప్పారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు పొంది, తద్వారా ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాంటి గ్రూపులలోనూ నకిలీ గ్రూపులను సృష్టించి అవినీతికి పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. గత ప్రభుత్వ హాయంలో ఐదేళ్లు, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఏడాదిన్నర కాలం, అంతా కలిపి ఆరున్నర సంవత్సరాలలో మెప్మాలో ఎంత మేర అవినీతి జరిగిందనే విషయాలు త్వరలోనే బయటకు వస్తాయని చెప్పారు. మెప్మాలో జరిగిన అవినీతి మీద కమిటి ఏర్పాటు చేసి, పూర్తిస్థాయిలో విచారణ చేయించాలని తాను మున్సిపల్ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. త్వరలో ప్రభుత్వం కమిటిని ఏర్పాటు చేసి ఈ అవినీతి మీద విచారణ నిర్వహిస్తుందన్నారు. అవినీతికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదన్నారు. ఎన్ని గ్రూపులు ద్వారా అవినీతి జరిగింది, ఏ బ్యాంకుల పరిధిలో జరిగింది. వీటి వెనుక ఎవరున్నారు అనే

మిగతా 8లో



## సీఎంను కలిసిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సీఎం నారా చంద్రబాబునాయుడును గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజా సమస్యలను నివేదించారు. మొంథా తుపాను ప్రభావంతో నియోజకవర్గంలో దెబ్బతిన్న చెరువుల మరమ్మతులకు అత్యవసర నిధులు మంజూరు చేసి, పనులను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా కోరారు. అలాగే రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, నియోజకవర్గంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, మద్దతు ధరకు కొనుగోలు కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వినతులపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్వీకరించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

- సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత
- మత్స్యకార సహకార సంఘాలను బలోపేతం కోసం ప్రభుత్వం కృషి
- ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకల్లో మంత్రి డాక్టర్ స్వామి
- త్వరలో పల్లెపాలెంలో ఫిషింగ్ హార్బర్ పనులు: ఎమ్మెల్యే దామచర్ల



## సీఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందజేసిన మారిటైం బోర్డు ఛైర్మన్ సత్య

- ఆఫ్‌షోర్ నౌకల కమిషనింగ్ వేడుక, తొలి ఎలక్ట్రిక్ టగ్ స్టీల్ కట్టింగ్‌కు హాజరుకావాలని విజ్ఞప్తి
- నవంబర్ 29 కాకినాడ పోర్టు వద్ద జరగనుందని వెల్లడించిన డైరెక్టర్ షేక్ అహ్మద్ అలీషా



సూర్య www.suryaa.com



# ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రణాళికతో చేపట్టాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల

ధాన్యం సేకరణ ప్రక్రియపై జిల్లా, మండలం, సచివాలయాల స్థాయి అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రైతుల పండించిన ధాన్యం సేకరించడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. వ్యవసాయశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతుల ఇళ్లకు వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఒక్కొక్కరు 30 ఇళ్లను ఎంపిక చేసుకుని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులకు వివరించాలన్నారు. ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందనే విషయాలపై రైతులలో చైతన్యం తీసుకురావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చక్కని ప్రణాళిక రూపొందించాలన్నారు. ఆమేరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో ఎన్ని ఎకరాలలో ధాన్యం పంట సాగు చేశారో, ఎంత ధాన్యం ఉత్పత్తి జరుగుతుందో.. ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు. ఆర్ ఎస్ కే లకు ఏ రోజు ఎంతమంది రైతులు ధాన్యం విక్రయించడానికి వస్తారో ప్రణాళికలతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో 2.16 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారని ప్రాథమిక సమాచారం ఉందన్నారు. వారి కొరకు 117 ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. టార్పాలిన్ పట్టలు, గోనె సంచులు సిద్ధం చేసుకోవాలన్నారు. రైస్ మిల్లులు వివరాలు అందుబాటులో ఉండాలన్నారు. రైతుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ కల్టివేట్ యాప్ అమల్లోకి తీసుకురానున్నదని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి అమీర్ బాషా, సంస్థ జిఎం శివపార్వతి, వ్యవసాయ శాఖ డిడి అన్నపూర్ణ, సచివాలయాల కోఆర్డినేటర్ యశ్వంత్, ఆర్ డి ఓ లు, మండల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.





## టేబుల్ టెన్నిస్ పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీల్లో బాపట్ల విమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థినులు మొదటి బహుమతి సాధించిన విషయం గర్వకారణం అని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పాలనేని శ్రీనివాసరావు అన్నారు. జ్యోతి మరియు కీర్తి సౌత్ జోన్ ఇంటర్ – కాలేజీయేట్ యూనివర్సిటీ టీమ్ కు ఎంపిక కావడం కు మరింత గౌరవాన్ని తీసుకొచ్చిందని అన్నారు. కె. జ్యోతి, కె. కీర్తి,కె. నవ్య, ఎం. నాగఅశ్విని, చ్. శరణ్య బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యం అభినందించారు. విద్యార్థినుల ఈ విజయాన్ని కళాశాల మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విభాగాధిపతులు అభినందించారు. వారి కృషి, పట్టుదల మరియు క్రీడాస్ఫూర్తి కాలేజీకి ప్రత్యేక ప్రతిష్టను తీసుకువచ్చాయి. ఈ విజయాలు ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణగా నిలుస్తుంది. విజేతలకు కళాశాల హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్ పోటీలలో ఇంకా మెరుగైన విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తోంది. ఈ కార్యక్రమం లో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు,వైస్ ప్రెసిడెంట్ 2 చంద్ర శేఖర్, జాయింట్ సెక్రటరీ వెంకయ్య చౌదరి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ఐ హరిత, పీడీ రాంబాబు, విద్యార్థినిలు పాల్గొన్నారు.




## ఉమెన్స్ కళాశాలలో ఎన్‌సిసి డే వేడుకలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: క్రమశిక్షణతో కెరీర్ ఏర్పరచుకునేందుకు ఎన్సిసి తోడ్పడుతుందని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు తెలిపారు. బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ సి సి, డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు హాజరయ్యారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించారు. నవంబర్ చివరి ఆదివారం ఎన్సిసి డే ను పురస్కరించుకొని శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్సిసి డే కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ... దేశభక్తి న్యాయకత్వ లక్షణాల్ని పెంపొందించుకోవడానికి ఎన్సిసి ఎంతో ఉపయుక్తమన్నారు. ఎన్సిసి లో చేరడం వలన విద్యార్థి దశలోనే క్రమశిక్షణ కలిగి ఉంటారని, సాధారణ విద్యార్థులకు ఎన్సిసి లో చేరిన విద్యార్థులకు చాలా వ్యత్యాసం ఉంటుందని అన్నారు. యువత పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాల్లో పాల్గొంటేనే జాతి నిర్మాణం సాధ్యమౌతుందని తెలిపారు. అనంతరం క్యాడేట్స్ కర్రసాము, పిరమిడ్ ఫార్మేషన్, డాన్స్, చేసారు. ఈకార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు,వైస్ ప్రెసిడెంట్ 2 చంద్ర శేఖర్, జాయింట్ సెక్రటరీ వెంకయ్య చౌదరి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ఐ హరిత, హెచ్ ఓ డి వెంకటేశ్వరి, హెచ్ ఓ డి మహాలక్ష్మి, హెచ్ ఓ డి సువర్ణ కుమారీ, ,ఎన్ సి సి కేర్ టేకర్ నవ భాను, క్యాడేట్స్ పాల్గొన్నారు.



## టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల టీడీపీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం శాసనసభ్యులుమద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రజల నుండి అర్జీలు స్వీకరించి కన్సన్ డిపార్ట్మెంట్స్ కు పంపించి త్వరగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సుమారుగా 155 అర్జీలు రాగా,ఇందులో పెన్షన్ కోసం 25 అర్జీలు,ఇళ్ల స్థలాలు 110 అర్జీలు,ఇతర సమస్యలు 20 అర్జీలు వచ్చాయని ప్రజాదర్బార్ లో పాల్గొన్న కూటమి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, చీరాల మున్సిపల్ కౌన్సిలర్ గోలి జగదీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి




చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం పేరాల గోలి సదాశివరావు కల్యాణ మండపంలో ఈ నెల 30 వ తేదిన జరుగనున్న రాష్ట్ర చేనేత సదస్సు కార్యక్రమం పై చేనేత ఆహ్వాన కమిటీ అధ్యక్షులు దామర్ల శ్రీకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం మీడియా సమావేశం జరిగింది . ఈ సమావేశంలో ఆహ్వాన కమిటీ కన్వీనర్ బొక్క పరంజ్యోతి , కమిటీ నాయకులు ఇమంది వెమేశ్వరి , గోశాల ఆశీర్వాదం , చుండూరి వాసు ,దుడ్డు భాస్కర రావు , మేడా వెంకటరావు , ధరణికోట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారత దేశ చేనేత వస్త్రాలు దేశ సంస్కృతీ , సంప్రదాయాల వ్యక్తీకరణ ప్రతిరూపాలాని , చేనేత వస్త్రాలే ఆధారంగా ఉన్న సమాజంలో అధిక ఉత్పత్తితో చవక ధరలతో వస్త్రాలను అందించగల బట్టల మిల్లులు వచ్చి వస్త్ర వ్యాపారాన్ని ఆక్రమించా యని , ఆతరువాత పవర్ లూమ్స్ చేనేత పరిశ్రమను మరింత దెబ్బ తీశా యని అన్నారు . అయినా చేనేత వస్త్రాలకు ఉన్న మన్నిక , నాణ్యత బట్టి దేశ ,అంతర్జాతీయ మార్కెట్లో చేనేత వస్త్రాల స్థానాన్ని నిలబెట్టు కోగలుగు తున్నాయన్నారు .చేనేత పరిశ్రమకు దేశంలో అవిరళ కృషి చేసిన ప్రముఖ నాయకులు కీర్తి శేషులు శ్రీ ప్రగాఢ కోటయ్య గారు చేనేత సోసైటీలను ఏర్పాటు చేసి చేనేత పరిశ్రమకు భరోసా కల్పిం చారన్నారు. సొసైటీలను , చేనేత రక్షణ చట్టాలను ప్రభుతావులు సక్రమంగా అమలు చేయకపోవటం వలన చేనేత పరిశ్రమ అనేక వడిదుకులు ఎదురుకొంటుంది అన్నారు . చేనేతలు అప్పుల్లో మునిగిపోవటం వలన ఆదా యాలు లేక ఆకలి చావులు , ఆత్మహత్యలకు బాలి అవుతున్నారన్నారు. చేనేతల డిమాండ్లు ప్రభుత్వాలకు తెలియచేయుటకు ఈనెల 30వ తారీఖున రాష్ట్ర చేనేత సదస్సును నిర్వహి స్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో గొర్రె పాటి రవి కుమార్ , వెంకటేశ్వం ్మ్మ , ముట్టి శేషులు , కాటి మార్క్ , దానియేలు , కలామ్ , పుల్లయ్య సుధాకర్ పాల్గొన్నారు .



## ఏఎంసీ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతరపు జనార్దన్ జన్మదిన వేడుకలను శుక్రవారం కూటమి పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వేటపాలెం మండలం కొత్తపేటలోని నివాస గృహంలో ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్దన్ ను చీరాల టీడీపీ సీనియర్ నాయకులు మల్లిరామకృష్ణ, గుంటూరు మాధవరావు కలిసి పూల బొకేను అందజేసి శాలవా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. పలువురు సామాజిక మాధ్యమాలలో జనార్దన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## సినీఫక్కీలో మోసం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: సినీ ఫక్కీలో దోపిడీ జరిగిన సంఘటన కర్లపాలెం జాతీయ రహదారి యాక్షన్ టవర్స్ సమీపంలో చోటుచేసుకుంది. ఛందోలు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కర్లపాలెం ఎంవిరాజుపాలెంలోని తన కూతురు ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణం వేళలో చీటి డబ్బులు ఛందోలులో ఇవ్వమని 8000 తన కూతురు ఇచ్చింది. ఆ డబ్బులు తీసుకొని జేబులో పెట్టుకొని టీవీస్ మోపెడ్ పై వెల్లుచుండగా యాక్షన్ టవర్స్ వద్దకు వెళ్ళగానే ఈరోజు మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని ఇరువురు వ్యక్తులు మేము గంజాయి సప్లై చేసే వారిని పట్టుకునే పోలీసులమని బండి ఆపారు. బండి కాగితాలు ఎవని తనిఖీలు నిర్వహించారు. జేబులో ఉన్న 8 వేలలో కొంత సొమ్ము తీసుకొని కొంత జేబులో పెట్టి మీ దగ్గర గంజాయి లేదని పంపించి వేశారు. ఆయన ఇంటికి వెళ్లి జేబులోని డబ్బులు చూసుకోగా 4 వేల పైబడి తీసుకున్నట్లు గ్రహించి కర్లపాలెం పోలీసులను బాధితులు ఆశ్రయించారు. ఎస్ ఐ రవీంద్ర సంఘటన స్థలాన్ని పరిశీలించి సీసీ కెమెరాల ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు.

## బేస్ బాల్ జిల్లా జట్టుకు హైవెండ్ విద్యార్థులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు చదువుతోపాటు పలుక్రీడలలో రాణిస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ఎంపికై పాఠశాలకు, తల్లిదండ్రులకు, కర్లపాలెంకు మంచిపేరు ప్రతిష్ఠలు తీ సుకొస్తున్నారని ఎండి బొడ్డు సాయిమహేంద్రబాబు అన్నారు. హైవెండ్ హైస్కూల్ కు చెందిన ఆట్ల ధనుష్ రెడ్డి అండర్–14, అండర్–17లో పుట్టా సాయి హర్షవర్ధన్ రెడ్డి పల్నాడు జిల్లా లోని కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 19వ తేదిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బేస్ బాల్ పోటీలు నిర్వహించగా ఉమ్మడి గుంటూరు జిల్లాజట్టుకు ఎంపికయ్యార న్నారు. నవంబరు 29 నుంచి డిసెంబరు 1వ తేది వరకు చిత్తూరు జిల్లా పలమనేరు లో జరి గే రాష్ట్ర స్థాయి పోటీలలో ఆట్ల ధనుష్ రెడ్డి, పుట్టా సాయిహర్షవర్ధన్రెడ్డిలు పాల్గొంటారని సాయి మహేంద్రబాబు వివరించారు. హైవెండ్ హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం ఆట్లధనుష్ రెడ్డి పుట్టా సాయిహర్షవర్ధన్ రెడ్డి,పిఇటి వీరశేఖర్ ను పాఠశాల యాజమాన్యం, ఉ పాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉదయ చంద్ర రావు, డైరెక్టర్ చాందిని, అంజనేయప్రసాద్, వెంకటజ్యోతి,ఉపాధ్యాయులు రఫీ, షర్మిలబేగం, పరీదా జెరీనా తదితరులు అభినందించారు.

## ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి

వేమూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యం సేకరించేందుకు కొనుగోలు కేంద్ర సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తహసిల్దారు సుశీల తెలియజేశారు. శుక్రవారం వేమూరు మార్కెట్ యార్డ్ లో డి సి ఎం ఎస్ ద్వారా నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా దాన్ని కొనుగోలుకు అవసరమైన గోతాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు, రైతులకు అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా కొనుగోలు కేంద్ర సిబ్బంది సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు, ఆమెతోపాటు ఏవో ప్రేమ్ సాగర్, డిసిఎంఎస్ సిబ్బంది ఉన్నారు.



# క్లాప్ మిత్రాలు గ్రామాలను స్వచ్ఛ ఆంధ్రాగా తీర్చిదిద్దాలి: ఎంపిడివో



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: క్లాప్ మిత్రా, సి ఆర్ పి లు, ముఖ్యంగా గ్రామాలను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తయారు చేయాలని సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు పేర్కొన్నారు. సంతనూతలపాడు మండలం పి.గుడిపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్.డబ్ల్యూ.పి.సి. కేంద్రంలో శుక్రవారం జరిగిన క్లాప్ మిత్రా, సి.ఆర్.పి. ల ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి గుడిపాడు పంచాయతీ కార్యదర్శి ఆర్. జ్యోతి అధ్యక్షుత వహించారు. ముఖ్యంగా గ్రామాల్లో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో సురేష్ బాబు కోరారు. గ్రామాల్లో ప్రతిరోజు ఉదయాన్నే క్లాప్ మిత్రా లు గ్రామస్తుల నుండి తడి చెత్త పొడి చెత్త లను సేకరించి ఎస్. డబ్ల్యూ. పి.సి. కేంద్రానికి తరలించి నాణ్యమైన కంపోస్ట్ ఎరువులు తయారికి పాటుపడాలన్నారు. ముఖ్యంగా క్లాప్ మిత్రాలకు అర్హత ఉంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు తప్పక కేటాయిస్తామని ఎంపీడీవో సురేష్‌బాబు ఈ సందర్భంగా తన ప్రసంగంలో వారికి హామీ ఇచ్చారు. ముఖ్యంగా పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ సబ్సిడీ గృహ నిర్మాణాలు తప్పక కేటాయిస్తామని ఎంపీడీవో సురేష్‌బాబు పేర్కొన్నారు. సీఆర్పీల పర్యవేక్షణలో క్లాప్ మిత్రాలచే గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని ఎంపీడీవో సురేష్‌బాబు తెలిపారు. క్లాప్ మిత్రా వేతనాలు పెంపు ప్రక్రియ ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉన్నట్టు ఎంపీడీవో సురేష్‌బాబు వెల్లడించారు. ఎంపీడీవో డి.సురేష్‌బాబు పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి ఆర్ జ్యోతి, ఆధ్వర్యంలో మండల స్థాయి కార్యదర్శులు, సి.ఆర్.పి లు నాయకత్వంలో క్లాప్ మిత్రలు గుడిపాడు గ్రామంలో ముమ్మరంగా ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. శిక్షణ తదుపరి క్లాప్ మిత్రాలకు సర్టిఫికెట్స్‌ను ఎంపీడీవో డి.సురేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో వి.అరుణకుమారి, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, రిసోర్స్ పర్సన్ పి.రవికుమార్, గుడిపాడు, సంతనూతలపాడు పంచాయతీ కార్యదర్శులు ఆర్.జ్యోతి, ఎన్.ప్రతాప్ కుమార్ లు క్లాప్ మిత్రా లకు పంపిణీ చేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి మైనంపాడు పంచాయతీ కార్యదర్శి పి.రవికుమార్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో. కె. రవికుమార్, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు ఎన్. మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ హెూల్డ్ నిషేధం ఎత్తివేతను ఉపసంహరించుకోవాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఫ్రీహెూల్డ్ నిషేధం ఎత్తివేతను ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్ లో శుక్రవారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దళితులకు, బలహీనవర్గాల పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు రక్షణ కవచంగా ఉన్నటువంటి 9/77 అసైన్డ్ చట్టాన్ని రాష్ట్ర మంత్రి వర్గం సవరణ చేసి అమ్మకాలు కొనుగోలుపై ఉన్న ఫ్రీఓల్డ్ నిషేధాన్ని ఎత్తివేయటం సరైనది కాదని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం సుమారు 33 లక్షలు ఎకరాలు భూములు పేదలకు పంపిణీ చేశాయన్నారు. అందులో సుమారు 13 లక్షల ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు ప్రభుత్వాలు తెలియజేశాయని అన్నారు. అందులో సుమారు 7లక్షల ఎకరాల వరకు గత ప్రభుత్వంలో అనర్హులు చట్టబద్ధం చేసుకున్నారని తెలిపారు. ఈ భూములన్ని స్వాధీనం చేసుకొని పేదలకు తిరిగి ఇస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ప్రకటించినదని తెలిపారు. ఇప్పుడు ఆ భూములను అక్రమదారులకే కట్టబెట్టడానికి అసైన్ చట్టాన్ని సవరించటం దళితులకు పేదలకు తీవ్ర అన్యాయం చేయడమేనని అన్నారు . పరిశ్రమలకు దళితులు పేదల అసైన్ భూములు 99 సంవత్సరాలకు లీజుకు ఇస్తున్నట్లు ప్రకటించటం సరైనది కాదన్నారు. పచ్చిపొగాకు కూలీలు మేస్త్రీలు డ్రైవర్ల మండల సదస్సు ఈనెల 28న సంతనూతలపాడులో జరుగుతున్నదని మండలంలోని పచ్చిపొగాకు కూలీలందరూ రావాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు, సంఘం నాయకులు దారా సుబ్బారావు, కూకట్ల రాములు, కోతి అంజయ్య, జి అంజి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో డిఏపీ ఎరువు లభ్యం

## ఏవో సుబ్బారెడ్డి

పంగులూరు, మేజర్‌న్యూస్: డిఏపి కోసం ఎదురుచూసిన రైతాంగం ఆందోళన చెందవద్దని, మండలానికి డీఏపీ ఎరువు వచ్చిందని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ, ఎరువుల వ్యాగన్ గురువారం వచ్చిందని తెలిపారు. ఈ మండల రైతాంగ అవసరాలకు 500 టన్నుల డిఏపి ఎరువుకావాలని పై అధికా రులకు తెలియజేశామని, అయితే ప్రస్తుతం 250టన్నులు మాత్రమే మండలానికి కేటా యించారని చెప్పారు. ఇందులో రామకూరు రైతు సేవ కేంద్రానికి పది టన్నులు, బైటమంజులూరు రైతు సేవ కేంద్రానికి పది టన్నులు, కొండమూరు రైతు సేవ కేంద్రానికి 20టన్నులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మిగతా 210 టన్నులు మండలంలోని బూదవాడ, చందలూరు, పంగులూరు, కోటపాడు, కొండ మంజులూరు, ముప్పవరం, జాగర్లమూడి వారి పాలెం సొసైటీలకు ఇస్తున్నామని, నూజిలపల్లి సొసైటీకి ఇవ్వడం లేదని సుబ్బారెడ్డి తెలిపారు. త్వరలోనే ఈ కేంద్రాలకు వస్తుందని, రైతులు ఆందోళన చెల్లకుండా ఆయా రైతు సేవా కేంద్రాలు, సొసైటీల ద్వారా డి ఏ పి ఎరువును పొందవచ్చు అన్నారు.

# మార్కాపురం జిల్లాకే ప్రజల ఏకగళ స్వరం

## - ఎర్రగొండపాలెంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం-



ఎర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎర్రగొండపాలెంలో అఖిలపక్షాలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రైతు సంఘాలు కలిసి రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించాయి. స్థానిక ఎన్జీవో హెూం వద్ద జరిగిన ఈ సమావేశానికి ఎర్రగొండపాలెం నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ మెడబలిమి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్ షేక్ సైదా, సిపిఐ సీనియర్ నాయకులు అందే నాసరయ్య, సిపిఎం నాయకులు సోమయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకులు దేవేండ్ల శ్రీనివాసరావు, ఆమ్ ఆద్మీ జిల్లా అధ్యక్షులు వేసపోగు సుదర్శనం, ఎంపీజే రాష్ట్ర నాయకులు రజాక్ తదితరులు మాట్లాడారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుచేయాలనే డిమాండ్ చాలా కాలంగా ప్రజల్లో ఉందని, గత పాలకులు ప్రజాభిప్రా యాలను పక్కనపెట్టి జిల్లా పునర్విభజనలో అశాస్త్రీయ నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లాను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల మంత్రుల సబ్‌కమిటీ సానుకూలంగా చర్చించినప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు కనిగిరి సి.ఎస్. పురం పర్యటనలో జిల్లా అంశాన్ని ప్రస్తావించకపోవడం ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నదని పేర్కొన్నారు. ఈ నెల 24న మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టాలని నిర్ణయించారు. అలాగే శ్రీశైలం కూడా మార్కాపురం జిల్లాలో కలపాలని తీర్మానం చేశారు. ఉద్యోగావకాశాలు, అభివృద్ధి, వలసల నివారణ ఈ ప్రాంత భవిష్యత్తు కోసం మార్కాపురం జిల్లా ఏర్పాటు తప్పనిసరి అని నాయకులు ఏకముగా అభిప్రాయపడ్డారు. తెలంగాణ సాధన తరహాలో ఐదు నియోజకవర్గాల ప్రజలతో విస్తృత ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. తరువాత నాయకుల బృందం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబును కలిసి జిల్లా ఏర్పాటు అవసరాన్ని వివరించి, దీనిపై పార్టీ జోక్యం కోరారు. ఈ సమావేశంలో కే.వి.కృష్ణగౌడ్, రాచిటి ప్రసాద్, టి.అచ్చయ్య, ఎలిసెల కోటేశ్వరరావు, ఆలేటి నాగయ్య, తాళ్లపల్లి సుబ్బారావు, బి.రామయ్య, డి.బాలకృష్ణారెడ్డి, మహబూబ్ వలీ, కోట డేవిడ్, గాలి వెంకటరామిరెడ్డి, మెడబలిమి మౌంట్ బాటన్, గుమ్మా రాజయ్య, ముటుకూరి వెంకటేశ్వర్లు, గజ్జ వెంకటేశ్వర్లు, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి వెళ్లి తడి-పొడిచెత్తపై అవగాహన కల్పించండి

పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఇంటికి వెళ్లి తడి, పొడి చెత్తను వేరు చేసే విషయంపై ప్రజలకు ఖచ్చితమైన అవగాహన కల్పించాలని ఎంపీడీవో బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం గోపాలపురం గ్రామంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల కింద దీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమాన్ని గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే చిత్తశుద్ధితో గ్రీన్ అంబాసిడర్లు పనిచేయాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. మురుగు కాలువలను శుభ్రం చేసి, చెత్త పేరుకు పోయిన ప్రదేశాలను శుద్ధి చేశారు. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న ముళ్ల చెట్లను తొలగించి గ్రామాన్ని మరింత శుభ్రమైనదిగా తీర్చిదిద్దారు. గ్రామంలో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా చూడాలని గ్రీన్ అంబాసిడర్లు మార్పుకు మార్గదర్శకులు కావాలి అని ఎంపీడీవో బ్రహ్మయ్య పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుందరావు, నీటి సంఘం చైర్మన్ పాలపర్తి రమణయ్య, పంచాయతీ కార్యదర్శులు అరవింద రెడ్డి, కృష్ణమూర్తి, ఇండ్ల హరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఆథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థులు



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలు లోని జవహర్ నవోదయ పాఠశాలలో ఉమ్మడి ప్రకాశం జిల్లాస్థాయి బాల, బాలికల అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అండర్ -17 విభాగంలో పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్. సందీప్ హై జంప్ లో, అబ్బు. పూజిత హేమర్ త్రో లో ప్రథమ స్థానం సాధించిన సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి తెలియజేశారు. ఈ విద్యార్థులు ఈనెల 24న వినుకొండలో జరుగు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని పిఈటి తోట వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా పిఈటి కర్ణ నాగేశ్వరరావు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి: ఎస్ఐ



పంగులూరు, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రేణింగవరం ఎస్సై వినోద్‌బాబు అన్నారు. శుక్రవారం సాయంత్రం రేణింగవరం గ్రామంలోని ప్రధాన వీధుల్లో పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ బాబు మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం వలన ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడుకోవచ్చని, ప్రయాణాలు కూడా క్షేమదాయకంగా ఉండాలని అన్నారు. కుటుంబ యజమాని ప్రమాదంలో చనిపోతే కుటుంబం మొత్తం ఇబ్బంది పడాల్సి వస్తుందని, అందువలన హెల్మెట్ ప్రధానమైందని అన్నారు. ప్రతి ప్రయాణికులు హెల్మెట్ ధరించాలని అన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే జరిమానా విధిస్తామని, కేసులు కూడా పెడతామని ఆయన హెచ్చరించారు.

# ఈనెల 30న ఎన్ ఎం ఎమ్మెస్ మోడల్ టెస్ట్

పంగులూరు, మేజర్‌న్యూస్: ఈనెల 30వ తేదీన ఇంకొల్లు, చందలూరు, అద్దంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌ఎంఎంఎస్ మోడల్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ శుక్రవారం తెలిపారు. జిల్లాలోని ఇంకొల్లు, పంగులూరు, అద్దంకి, కొరిశపాడు ,వేటపాలెం, చీరాల, మార్టూరు, మండలాలకు చెందిన 514 మంది విద్యార్థులు ఈ మోడల్ టెస్టులకు హాజరవుతున్నారు అన్నారు.

సూర్య
www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల





## పొగాకు రైతులకు అండగా కూటమి: గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: దేశ చరిత్రలోనే ప్రభుత్వం పొగాకు కొనుగోలు చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానికి దక్కుతుందని రైతుల అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి మండలం, బుట్టువారి పల్లె గ్రామంలో శుక్రవారం బర్లీ పొగాకు గుచ్చుతున్న మహిళలతో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఏడాది పొగాకు పంట దిగుబడి, పెట్టుబడులు, తెగుళ్ల తదితర అంశాలపై మహిళా రైతులతో మాట్లాడారు. పొగాకు పంట కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని డాక్టర్ లక్ష్మీ వారికి హామీ ఇచ్చారు. పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం తగిన మద్దతు ధర అందించడం కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని ఆమె వివరించారు. గత ఏడాది కూడా పొగాకు కొనుగోలు చేయని సందర్భంలో స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు మన జిల్లాకు వచ్చి రైతుల బాధలు తెలుసుకొని టొబాకో కంపెనీలతో మాట్లాడి రైతుల సమస్యలు పరిష్కరించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. డాక్టర్ లక్ష్మీ మహిళలతో కలివిడిగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న దాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వస్తున్నాయా అని తెలుసుకుంటూ, వారి బాధలు తెలుసుకుంటూ మాట్లాడడం పట్ల వారు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## భూ సమస్యలపై నమోదైన అర్జీని పరిష్కరించాలి

సూర్య ప్రతినిధి బాపట్ల



భూ సమస్యలను రెవిన్యూ అధికారులు నిశితంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. భూ సమస్యలు, రెవెన్యూ అంశాలపై సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులతో శుక్రవారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో సమావేశం అయ్యారు.భూ సమస్యలపై నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు. నిషేధిత భూములపై ఫిర్యాదులు వస్తే ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవిన్యూకి సంబంధించిన పూర్తి వివరాలు, దస్త్రాలు భద్రంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అంశాలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్ డి ఓ లు పి గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, మండల తహసిల్దార్లు, తదితరులు, పాల్గొన్నారు.

## జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన అనగాని



రేపల్లె, మేజర్‌న్యూస్: చదువుకున్న ప్రతి అభ్యర్థిని ఉద్యోగార్థిగా తీర్చిదిద్దుతూ వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల కల్పనకై ప్రత్యేక చొరవ తీసుకుని జాబ్ మేళా ద్వారా ఎందరికో ఉపాధి చూపిస్తున్నారని తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి ఎం. మాధవి మాట్లాడుతూ రేపల్లెలో ఈ నెల 28వ తేదీన జరగనున్న మెగా జాబ్ మేళా లో హెటిరో ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, జెయింట్ క్లౌడ్ టెక్నాలజీస్, ఆక్సిస్ బ్యాంక్, ఫ్లక్స్ టెక్ సొల్యూషన్స్, రెడ్డీస్ ఫౌండేషన్, హీరో మోటార్స్, టెక్‌లింక్స్ ఇన్నోవేషన్స్ వంటి ప్రముఖ 17 కంపెనీలు పాల్గొననున్నా యని తెలిపారు.ఈ కంపెనీల ద్వారా జూనియర్ సీనియర్ కెమిస్ట్, ఫ్రంట్ ఎండ్ బ్యాక్ ఎండ్ డెవలపర్, వెబ్ డెవల పర్, మేనేజర్లు, ప్రొడక్షన్ ఆపరేటర్లు, ఐటీ రిక్రూటర్లు, సేల్స్ ఆఫీసర్లు తదితర విభాగాల్లో మొత్తం 890 ఉద్యో గాలు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు హాజరుకావలసిన అభ్యర్థులు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి, 10వ తరగతి, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బిటెక్, ఎంబిఏ, ఎంసిఏ తదితర అర్హతలు కలిగి ఉండాలని తెలియజేశారు.మరిన్ని వివరాల కోసం 90323 84374 నంబరుకు అభ్యర్థులు సంప్రదించవచ్చు అని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యక్తిగత సహాయకులు ధర్మ తేజ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆనంద ఆశ్రమంలో పోలి పాఢ్యమి



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో పోలిపాఢ్యమి పురస్కరించుకొని శుక్రవారం తెల్లవారుజాము నుండి మహిళలు ఆశ్రమ ఆవరణలో ఓంకారం శివలింగాకారం స్వస్తిక్ ఆకారంలో దీపాలు వెలిగించి తులసి కోట దగ్గర పసుపు నీటితో శుద్ధిచేసి అష్టదళ పాదపద్మము ముగ్గులు వేసి పసుపు కుంకుమతో అలంకరించి దీపాలు పెట్టారు తదనంతరం ఆశ్రమ ఆవరణ బావిలో పసుపు కుంకుమ గంధం అక్షతలు సమర్పించి దీపాలు వెలిగించారు నారికేల నైవేద్యం సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఆశ్రమ అర్చకులు మణి బాబు శర్మ భైరవానంద స్వామి భక్తులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి తెక్వాండోలో సెయింట్ ఆన్స్ విద్యార్థులకు పతకాలు

వేటపాలెం మేజర్‌న్యూస్: చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ బి.టెక్ విద్యార్థులు రాష్ట్రస్థాయి తెక్వాండో పోటీలలో రాణించారు. కాకినాడలో జరిగిన 41వ స్టేట్ సీనియర్ కైరుజి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో పందరబోయిన భాను రేఖ (అండర్ 57 కెజి) స్వర్ణం, యస్.కె. షాహిద్ (ఓవర్ 87 కెజి) కాంస్యం, సి.హెచ్ అభిరామ్ రజతం సాధించారు. భాను రేఖ హైదరాబాద్‌లో జరిగే జాతీయ పోటీలకు అర్హత సాధించింది. కళాశాల నిర్వహణ, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో పోలి పాఢ్యమి పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: కార్తీక మాసం అమావాస్య మరుసటి రోజు పోలి పాఢ్యమి సందర్భంగా శుక్రవారం తెల్లవారు ఓజాముణ మహిళలు మండలంలోని తూర్పు గంగ వరం, శివరామపురం గ్రామం బొల్లం బావి దగ్గర ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత అగస్తీ శ్వర శివాలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో పోలి పాఢ్యమి పూజలు చేశారు. అరటి ప్రమిదలలో దీపాలు వెలిగించి జలాలకు హారతులిచ్చి ప్రమిదలను నీటిలో వదిలి భక్తిశ్రద్ధలతో నమస్కరించారు. గంగా పార్వతి సమేత అగస్తీశ్వర ఆలయ పూజారి మామిళ్ల ఆంజనేయ శర్మ స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు.

## తుపాను ఫైటర్స్ సేవలు మరువలేనివి






దర్శి, మేజర్‌న్యూస్: తుఫాన్ ఫైటర్స్ సమిష్టి కృషితోనే నష్ట నివారణను కొంతమేర ఆపగలిగామని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఆశిస్సూ సేవా సంస్థ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని పాఠశాలల్లో 9, 10 తరగతి చదువుతున్న ఆడపిల్లలకు సైకిల్ పంపిణీ చేయనున్నట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. దొనకొండ టౌన్, దర్శిలోని గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద ఇటీవల మొంథా తుఫాను కారణంగా భాధితులకు, ఫైటర్స్‌కి దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో అసిస్ట్ సేవా సంస్థల సహకారంతో దర్శిలో 160, దొనకొండ లో 86 మొత్తం 246 మందికి 10కేజీల బియ్యం, 1కేజీ ఆయిల్, 1 కేజీ కందిపప్పు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టీవెన్, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## బేస్తవారిపేటలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ సుశీల పర్యటన



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలో శుక్రవారం కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు శుక్రవారం బేస్తవారిపేటలోని ప్రధాన రహదారిపై రోడ్ ఆక్రమించి ఎవరైతే వ్యాపారస్తులు షాపులు గాని, బండ్లు గాని నిలిపి ప్రమాదాలకు కారకులు అవుతున్నారో ఆ షాప్ యజమానులకు జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ సుశీల వారిని హెచ్చరించడం జరిగింది. వెంటనే రోడ్లపై ఉన్న షాపులను బండ్లను తొలగించాలని వాహనదారులు కూడా తమ వాహనాలను రోడ్ల పైన నిలపరాదని వారు తెలియజేశారు. ఈ విషయమై రోడ్డు రవాణా అధికారులు, పంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకొని తక్షణమే రోడ్లపై ఆక్రమించుకున్న వాటిని తొలగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సుశీల ఆర్టీవో నిర్మియ, కంభం సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, ప్రజలు పాల్గొన్నారు.




## ఈవీఎం యంత్రాలు భద్రతను పరిశీలించిన కలెక్టర్ వినోద్‌కుమార్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: ఈవీఎం యంత్రాలు భద్రంగా ఉన్నాయని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.బాపట్ల శివారులోని మార్కెట్ యార్డులోని గోదాములో భద్ర పరిచిన ఈవీఎం స్ట్రాంగ్ రూములను శుక్రవారం కలెక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల అనుసరించి ఈవీఎం గోదాముల భద్రతను ఆయన పరిశీలించారు. సీసీ కెమెరాలు పని తీరుపై ఆరా తీశారు. పోలీసుల భద్రతను పరిశీలించారు. ఏలాంటి సమస్యలు రాకుండా భద్రత చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, తహసిల్దార్ సలీమా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మరిల్లులో నిత్యావసరాలు అందజేత

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ వారు బొమ్మరిల్లు అనాథ బాలబాలికలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగినది. ఈ సేవలో పాల్గొన్నవారు శ్రీ విశ్వ వికాస భారతి సేవ సంస్థ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ పోతులూరి శివబ్రహ్మాచార్యులు అధ్యక్షులు అద్దేపల్లి శివరామరాజు కోశాధికారి జంపని శివానంద్ కుమార్, బొమ్మరిల్లు నిర్వాహకులు రాజ్యలక్ష్మీ కాశిం తదితరులు పాల్గొన్నారు. సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు.





# ఇదే ఉత్సాహాన్ని కొనసాగించండి

**ప్రకాశంలో డ్వామా సేవలు అభినందనీయం**

**జిల్లాకు అవార్డులు రావడంపై కమిషనర్ కృష్ణతేజ ప్రశంసలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా డ్వామా సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలని ఏపి పంచాయితీ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ కృష్ణతేజ జిల్లా అధికారులకు సూచించారు. ఇటీవల జిల్లాకు అవార్డులు రావడంపై ప్రకాశం డ్వామా పిడి జోషఫ్ కుమార్‌తో పాటు ఏపిడి చంద్రశేఖర్‌రెడ్డి, పివోలు రాజేష్, షేక్ నజీమ్ ఉద్దీన్, జేఈ మల్లిఖార్జునరావులను శుక్రవారం తాడేపల్లిలోని సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో ప్రత్యేకంగా అభినందించారు. ప్రశంసా పత్రాలు అందజేసి పిడి జోషఫ్‌కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. జిల్లాలో జరుగుతున్న శాఖకు సంబంధించిన పనులుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో పని చేస్తూ ప్రకాశం జిల్లాను అగ్రస్థానంలో నిల పాలని సూచిస్తూ, మరో సారి పిడితో పాటు అధి కారులకు కమిషనర్‌కు అభినందనలు తెలియజేశారు.

# జిజిహెచ్‌ను సందర్శించిన డిఆర్వో ఓబులేసు

**వసతులు పరిశీలన, వైద్య సేవలపై ఆరా**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా రెవెన్యూ అధికారి బి. సిహెచ్. చిన ఓబులేసు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిజీహెచ్ సుపరింటెండెంట్‌లతో కలసి శుక్రవారం ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. రోగులకు అందిస్తున్న వసతులు, పారిశుద్ధ్య ఏర్పాట్లను, డంపింగ్ యార్డ్ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో రోగులకు అందిస్తున్న వసతులు, ఉన్న సైడు మురుగు కాలువల నిర్వహణ, పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనలతో జిజిహెచ్‌ను సందర్శించి రోగులకు అందిస్తున్న వసతులు, పారిశుధ్య ఏర్పాట్లను, డంపింగ్ యార్డ్ నిర్వహణ, పరిశీలించడం జరిగిందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కి నివేదిక ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, జిజీహెచ్ సుపరింటెండెంట్ డా. మాణిక్యరావు, జిజిహెచ్ వైద్యులు తదితరులు ఉన్నారు.

## వాస్తవాలు తెలుసుకుంటున్నాం: మెప్మా పిడి శ్రీహరి

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగర పరిధిలో మెప్మా ద్వారా నకిలీ గ్రూపులు సృష్టించి బ్యాంకు రుణాలు కాజేసిన విషయంలో వాస్తవాలను తెలుసుకుంటున్నామని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ పి శ్రీహరి తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మెప్మా పరిధిలో గతంలో ఆఫ్‌లైన్ పద్ధతిలో బ్యాంకుల ద్వారా రుణాల మంజూరు జరిగిందని వివరించారు. ఆఫ్‌లైన్ ద్వారా రుణాలు మంజూరు జరిగినందున కొంత అవినీతి జరిగిందని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ అవినీతిని అరికట్టేందుకు ఈఏడాది ఆగష్టు నుంచి ఆన్‌లైన్ పద్ధతిలో బ్యాంకు రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో ఆఫ్‌లైన్ ద్వారా ఎన్ని గ్రూపులకు రుణాలు మంజూరు చేశారు, ఏఏ బ్యాంకులు ఏఏ గ్రూపులకు రుణాలు ఇచ్చారు అనే వివరాలను తమకు తెలియజేయాలని అన్నీ బ్యాంకులకు నోటీసులు పంపించామని తెలిపారు. బ్యాంకుల నుంచి రుణ గ్రహీతుల వివరాలు వచ్చిన తరువాత ఆ వివరాలు మెప్మా గ్రూపుల్లో ఉన్నాయా...? లేదా..? అనే విషయాలను విశ్లేషిస్తామని తెలిపారు. రుణాలు పొంది తిరిగి చెల్లించని గ్రూపులను గుర్తిస్తామని తెలిపారు. ఏవి నకిలీ గ్రూపులు అనే వివరాలను కూడా విశ్లేషించడం జరుగుతుందన్నారు. నకిలీ గ్రూపులు ఉంటే అందుకు బాధ్యులెవరో గుర్తించి వారి మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు గాను ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతోందన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించేలా అధికారులు పనిచేయాలి

**ప్రజాదర్బార్‌లో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్**





దొనకొండ, మేజర్‌న్యూస్: ప్రజలు సమస్యలతో వచ్చినప్పుడు వారి సమస్యలు సత్వరమే పరిష్కరి ంచేలా అధికారులు పని చేయాలని దర్శి నియో జకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. మండలం లోని అన్ని గ్రామాల ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని పరిశీలించి అధికారుల తో మాట్లాడి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతా కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువనేత ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు స్వయంగా ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అదే స్ఫూర్తితో మండలంలోని అధికారులు అందరూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిం చేందుకు కృషి చేయాలని కోరారు. దొనకొండను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. అనంతరం సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమాదేవి, ఎంపీడీవో వసంతరావు, నాయక్, అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, మాజీ మండలాధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 23న ఎంపి మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 23వ తేదీన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ఒంగోలులో ఎంపి మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 9 గంటలకు ఒంగోలులో రిమ్స్ వైద్యశాలలో శ్రీ సత్యసాయి జయంతి వేడుకల సందర్భంగా సత్యసాయి సేవా సమితి వారు నిర్వహించు రోగులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. 9.30 గంటలకు హౌసింగ్ కార్యాలయం దగ్గర గనుల శాఖ వారి నూతన కార్యాలయ భవన శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 11 గంటలకు ఒంగోలులో ఆటో నగర్‌లో ఏపి ఇండస్ట్రియల్ కార్పొరేషన్ వారి సిమెంట్ రోడ్లు మరియు కాలువలు శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 12.30 గంటలకు ఒంగోలులో అంజయ్య రోడ్డులో యంకెఆర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## మొక్కల పైనే సమాజం మనగడ: ఏపీఓ మురళి

దర్శి, మేజర్‌న్యూస్: సమాజం అనగన మొక్కలపైన ఆధారపడి ఉందని అందులో భాగంగా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఏపీఓ బోయిన మురళి అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం కమ్యూనిటీ ప్లాంటేషన్ మొక్కల పెంపుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీఓ మురళి మాట్లాడుతూ ఉండాలంటే మొక్కలను పెంచాలని కోరారు. సింగన్నపాలెం రోడ్‌లో రోడ్డు కిరువైపులా మొక్కలు నాటారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ లైసెన్స్‌ల మంజూరుకు ప్రత్యేక శిబిరం**


**కలెక్టరేట్ ప్రాంగణంలో శిబిరాన్ని ప్రారంభించిన జేసి గోపాలకృష్ణ**



ఒంగోలు, మేజర్‌న్యూస్: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అన్నారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా డ్రైవింగ్ లైసెన్స్, ఎల్.ఎల్.ఆర్ మంజూరు కోసం శుక్రవారం ఒంగోలులోని కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఎల్.ఆర్, డ్రైవింగ్ లైసెన్స్‌ల మంజూరులో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు గ్రీవెన్స్‌లో పలువురు దివ్యాంగులు తెలిపారని, దీనిపై స్పందించి ప్రత్యేకంగా ఈ శిబిరం ఏర్పాటు చేసామన్నారు. 59 మంది తమ వివరాలను నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో రవాణా శాఖ సిబ్బంది ఆన్ లైన్ ద్వారా ఎల్ఎల్ఆర్, లైసెన్స్ స్లాట్‌లను బుక్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సౌకర్యాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త, రవాణాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మాట వినేందుకు టీడీపీ ముందడుగు

**యర్రగొండపాలెంలో ప్రజాదర్బార్‌కు భారీ స్పందన**




యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజలు భారీగా హాజరయ్యారు. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అర్జీదారుల నుండి సమస్యలను నేరుగా స్వీకరించి స్పందించారు. ప్రతి అర్జీపై ప్రత్యేకంగా సమీక్ష చేసి, త్వరిత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజల కోసం ప్రజలతోనే ప్రజా సమస్యలను పరిష్కరించడానికే ప్రజా దర్బార్ కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకు తీసుకు వచ్చిందని కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షుడు చిట్యాల వెంగళరెడ్డి, కూటమి నాయకులు పాల్గొని ప్రజల సమస్యలపై స్పష్టత తీసుకొని తక్షణ స్పందన ఇచ్చారు. ప్రజల అవసరాలు – ప్రజల ముందే పరిష్కారం అన్న నినాదంతో జరిగిన ఈ కార్యక్రమం స్థానికంగా మంచి చర్చనీయాంశమైంది.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ఘనంగా జర్నలిస్ట్ బడే జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: సూర్య దినపత్రిక విలేకరి ముల్లా బడే జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు, నాయకులు బడే జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి, కేకులు కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, కోటి కాంతుల చిరునవ్వులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. బడే పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వారిలో వడ్డే వేణు, షేక్ హబీబ్, షేక్ అహ్మద్, పింగళి భానుచందర్, కొండలు, నర్రా వెంకటేశ్వర రెడ్డి, కోవూరి శ్రీనివాసులు, షేక్ బాజీ, మోర శ్రీనివాసరెడ్డి,పిల్లి కొండలు, రామకోటి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పొదిలి శ్రీను, అశోకు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు జైలు జీవితం తప్పదు

దర్శి, మేజర్‌న్యూస్: జగన్ నియంతృత్వ పోకడలు రాజ్యాంగ విరుద్ధ చర్యలపై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరించాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ విజ్ఞప్తి చేశారు. న్యాయస్థానాల ఎదుట నేరస్తులు బలప్రదర్శనలు చేయడం న్యాయవ్యవస్థపై ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళతాయని ఆక్షేపించారు. వైసీపీ అధినేత జగన్‌రెడ్డికి న్యాయస్థానాలంటే గౌరవం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక నేరాలలో అడ్డంగా దొరికిపోయి కోర్టుకు హాజరైన తీరు ప్రజాస్వామ్యాన్ని హేళన చేస్తుందన్నారు. న్యాయస్థానం ముందు హాజరయ్యేందుకు వెళ్లి ఎందుకు అంత హడావుడి సృష్టించారో అర్థం కావడం లేదన్నారు. రప్పరప్ప అంటూ ఫ్లెక్సీలు వేసి అల్లరి మూకలు సృష్టించిన హడావుడి ప్రజలందరూ గమనించారన్నారు. జగన్మోహన్‌రెడ్డి నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని ప్రజా విశ్వాసం ఆ పార్టీ కోల్పోయిందని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి వారి వంతు సహకారాన్ని అందించాలని అసెంబ్లీకి వెళ్లాలని డాక్టర్ లక్ష్మి హితవు పలికారు.

## పాము కాటుకు యువకుడు మృతి

### అయ్యప్ప దీక్షలో ఉండగా చల్లగిరిగల వద్ద ఘటన

### చికిత్స అందించినా దక్కని ప్రాణాలు

పొదిలి , మేజర్ న్యూస్ : మండలంలోని అక్కచెరువు గ్రామానికి చెందిన యువకుడు భోగాని సురేష్ (25) పాముకాటుకు గురై మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. సురేష్ తన బంధువుతో కలిసి బుధవారం సి.ఎస్.పురం మండలం భైరవకోనకు వెళ్లారు. అక్కడ పూజా కార్యక్రమాలు ముగించుకొని తిరిగి ప్రయాణంలో అదే రోజు రాత్రి కనిగిరి మండలం చల్లగిరిగల వద్ద ఉన్న శివాలయం లో బస చేసిన సమయంలో పాము కాటు గురయ్యాడు. వెంటనే గుర్తించిన స్థానికులు సురేష్ ను పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించి చికిత్స పొందుతుండగా గురువారం ఉదయం కన్నుమూశారు . కనిగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని బంధువులు గ్రామానికి తీసుకుని వచ్చారు. ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న వరికుంట్ల అనిల్ దంపతులు



పొదిలి, మేజర్ న్యూస్: కార్తీకమాసం చివరి రోజు శుక్రవారం శ్రీశైలం మల్లికార్జున స్వామిని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరి కుట్ల, సురేఖ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో స్పర్శ దర్శనం చేసుకుని కుంకుమ పూజ చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి కార్తీక దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో ఫణి కుమార్, పెనుగొండ స్వాతి, రావూరి సుబ్బారావు, సీతారామాంజనేయులు, మౌలిక జ్యోతి తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# ఎస్ ఆర్ ఆర్ ఖో ఖో అకాడమీ క్రీడాకారుల ప్రతిభ

### అండర్ -17 ఖో ఖో జట్టులో 9 మంది పంగులూరు క్రీడాకారులే



పంగులూరు, మేజర్ న్యూస్: ఈనెల 22 23 24 తేదీల్లో కాకినాడలో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో జరిగే అండర్–17 బాలుర ఖోఖో పోటీలలో పాల్గొనే ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన బాలురు జట్టు 12 మంది క్రీడాకారులలో 9మంది పంగులూరు ఎస్‌ఆర్‌ఆర్ ఖోఖో అకాడమీకి చెందినవారేనని, అకాడమీ సెక్రటరీ, మాగుంట సుబ్బరామిరెడ్డి బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల పిడి మేకల సీతారామరెడ్డి తెలిపారు. అండర్ కోకో బాలుర జట్టు ఎంపిక ఈనెల 18వ తేదీన సింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిందన్నారు. ఎంపికైన 9మందిలో ఎనిమిది మంది మాగుంట సుబ్బరామిరెడ్డి బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలకు చెందిన వారు కాగా, ఒకరు పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వారిని తెలిపారు. ఈ తొమ్మిది మందికి గత మూడు రోజులుగా ఎస్ ఆర్ ఆర్ ఖో ఖో అకాడమీలో క్యాంపు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వీరు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నారని చెప్పారు. తమ ఎంపికకు సహకరించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీ చెక్కా వెంకటేశ్వర్లు, శిరీషలకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

**పంగులూరు నుండి ఎంపికైన క్రీడాకారులు**

పి.నవీన్, పి.వెంకటేశ్వర్లు, వి.సాయి చరణ్. ఎస్ కే. అష్రాఫ్ అలీ. బి.తిరుమల, ఇ.గణేష్, డి. హేమంత్, జె.ఎల్లప్ప. ఎం.అక్షయకుమార్, కోచ్‌గా రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి .శివారెడ్డి, మేనేజర్‌గా పంగులూరు ఎస్ ఆర్ ఆర్ ఖో ఖో అకాడమీ కి చెందిన ఎస్.కె అలీ నవాజ్ లు ఎంపికైనట్లు సీతారామిరెడ్డి తెలిపారు.

# గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి: డిఎల్ డిఓ శ్రీనివాసరెడ్డి




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు థీమ్–5 శిక్షణ కార్యక్రమం, విజువల్లి క్లీన్ విలెజ్ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా వెలిగండ్ల మండలంలోని మొగళ్లూరు సచివాలయం పరిధిలో డిఎల్‌డిఓ కే.శ్రీనివాసులురెడ్డి, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ ఆధ్వర్యంలో మొగళ్ళరు సచివాలయంలో క్లాప్ మిత్రాలకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎల్‌డిఓ కే.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా ప్రతి పంచాయతీ పరిశుభ్రంగా ఉండే విధంగా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం కార్యక్రమం లో భాగంగా గ్రామంలోని అన్ని వీధులు, బస్టాండ్, స్కూల్స్, పార్కింగ్ స్థలాలు, అంగన్వాడి స్కూల్స్, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, వాటర్ ట్యాంకుల దగ్గర, నీటి బావుల దగ్గర, ఊరిలో వున్నా అన్ని వీధులు, రోడ్లు, రహదారులను గ్రీన్ అంబాసిడర్లతో అన్ని చెత్త కుప్పల ను నీటుగా తొలగించి అన్ని వీధుల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లించటం, నీల ట్యాంకులను క్లీనింగ్ చేపించి బ్లీచింగ్ చల్లించటం జరిగింది. ఈ కార్యక్రమం లో డిఎల్‌డిఓ కే.శ్రీనివాసులు రెడ్డి, ఎంపీడీవో గంగాధర్, డిప్యూటీ ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి కొండయ్య, సర్పంచి మోపురి లక్ష్మి, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది, హెల్త్ డిపార్టుమెంటు, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 6 నుండి 'నెక్స్ట్ జెన్ బాలోత్సవ్' ప్రారంభం

### జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో 67 విభాగాల్లో 23 రంగాల్లో ఆటల పోటీలు

### నమోదుకు ఈనెల 30 అఖరి తేదీ, పోస్టర్‌ను ఆవిష్కరించిన డిఈవో కిరణ్




ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యార్థులలో దాగివున్న వివిధ ప్రతిభలను వెలికి తీయడం కోసం 'నెక్స్ట్ జెన్ బాలోత్సవ్' పేరిట ఒంగోలులోని ప్రసిద్ధ విద్యాసంస్థ నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో మొత్తం 67 విభాగాలలో 23రంగాలలో సాంస్కృతిక, సాహిత్య పోటీలు నిర్వహిస్తున్నది. సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, వక్తృత్వం, కథలు చెప్పటం ఇటువంటి ఎన్నో విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించబడుతున్నాయని రాష్ట్రస్థాయిలో ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించడం మన ప్రాంతాల్లో ఇదే మొదటిసారి అని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అందరూ కూడా అర్హులే. ఈ పోటీలలో పాల్గొనడం పూర్తిగా ఉచితము. డిసెంబరు 6, 7, 13, 14తేదీల్లో ఈ పోటీలు నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేయబడింది. ఈ సందర్భంగా స్కూలు యాజమాన్యం వారు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఈ పోటీల ఉద్దేశం వివరించడం జరిగింది. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారి తమ సదుద్దేశాన్ని గమనించి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని వాగ్దానం చేశారని తెలియజేశారు. బాలోత్సవ్ ప్రచారానికి సంబంధించిన గోడపత్రికలను జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్ విడుదల చేశారు. సమావేశంలో స్కూల్ డైరెక్టర్లు డా. మురళీధర్ రెడ్డి, కె. అరవింద, ప్రిన్సిపాల్ డా. ఆర్.ఎల్.వి.రమేష్, ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనాలి అనే ఉద్దేశంతో ఆన్లైన్లో నమోదు చేసుకోవడానికి చివరి తేదీ 30.11.2025గా మార్పు చేసినట్లు యాజమాన్యం వారు వెల్లడించారు. మిగిలిన సమాచారం కొరకు 7660005774 / 7660001368 నంబర్లలో సంప్రదించవచ్చునని తెలిపారు.

## పాడి పరిశ్రమకు చంద్రబాబు పెద్ద పీట

### పశు పోషకులకు దాణా పంపిణీ చేసిన మండల టిడిపి అధ్యక్షులు



దర్శి మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పాడి పరిశ్రమకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపేట వేశారని మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని రామచంద్రపురం గ్రామంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆదేశాలతో మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు పశుపోషకులకు దానపంపిణీ చేశారు. పశువైద్యాధికారి దేవా నాయక్, వెలుగొండ రెడ్డి, నాగిరెడ్డి, కోటేశ్వరమ్మ శ్రీజ ఆదిలక్ష్మి బాబురావు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించటమే కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వేగవంతంగా పారదర్శకంగా పరిష్కరించటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో మీకోసం పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ నిత్యం పలు సమస్యలతో పలువురు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సూచనల మేర ప్రతి మండలంలో పిజిఆర్ఎస్ కార్యక్రమాలను చేపట్టుతు



న్నట్లు ఆయన పేర్కొన్నారు. సమస్యలపై అర్జీలను స్వీకరించి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు ప్రభుత్వ అధికారులతో సమీక్షలు నిర్వహించి తక్షణ చర్యలను గైకొన నున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ అర్జీలు, ఫిర్యాదులను స్వయంగా స్వీకరించిన ఆనంద బాబు, వేదిక వద్దనే ఉన్న అధికారులకు అర్జులను పంపించడం జరిగింది. వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి, తహసిల్దారు ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, యర్రం శెట్టి కరుణ శ్రీనివా సరావు, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, వేము లపల్లి జగన్నాథరావు, డొక్కు శ్రీనివాస రావులు, యడ్ల జయశీలరావు, నూతక్కి దినకర్ బాబు, భట్టిప్రోలు, సూరేపల్లి పిఎసిఎస్ చైర్మన్ లు పరుచూరి రమేష్, గోవర్ధనగిరి సుధాకర్, వాకా శేష బాబు పలువురు ప్రభుత్వ శాఖల అధికారులు, భట్టిప్రోలు మండలానికి చెందిన కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ మరియు మండలస్థాయి ప్రజాప్రతినిధులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు అమలుకు సహకరించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న పథకాల అమలులో బ్యాంకులు చురుకుగా సహకరించాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కనిగిరి పురపాలకసంఘం కార్యాలయంలో మెప్మా, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పీఎం స్వనిధి కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. పొదుపు గ్రూపులకు సంబంధించి లోన్ల రికవరీ గురించి బ్యాంక్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే రుణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బ్యాంకర్లను కోరారు. మెప్మా సి.ఎం.ఎం ఎలిషా బాబు మాట్లాడుతూ పి.ఎం స్వానిది లోన్ల రికవరీ చేస్తామని, ప్రతిరోజూ లోన్లకు సంబంధిచిన వివరాలను ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంక్ సిబ్బంది సుదీర్, భరణి, కిరణ్, బాలు, మెప్మా సి.ఓలు ఎస్.రమణమ్మ, దీప్తి తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేధిక ప్రజా దర్బార్ లో ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. పరిశీలించిన అర్జీలను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యపై వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు.

## రాష్ట్రస్థాయి ట్రక్వాండో పోటీలలో విద్యార్థుల ప్రతిభ



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి లోని బి.టెక్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి తెక్వాండో పోటీలలో ప్రతిభ చూపి పతకములను సాధించినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామ కృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణ రావు తెలిపారు. ఇటీవల కాకినాడలోని సూర్య కళామందిరములో జరిగిన 41 వ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సీనియర్ క్యైరుజి తైక్వాండ్ చాంఫియన్‌షిప్ పోటీలలో కళాశాల విద్యార్థులు పాల్గొని వివిధ కేటగిరిలలో స్వర్ణ, రజత, కాంస్య పతకాలను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు తెలిపారు. బి.టెక్ నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పందరబోయిన భాను రేఖ అండర్ 57 కెజి పోటీలలో స్వర్ణపతకమును, బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న ఎస్.కె. షాహిద్ ఒవర్ 87 కెజి కెటగిరిలో కాంస్య పతకము మరియు మెకానికల్ ఇంజినీరింగ్ విభాగములో మొదటి సంవత్సరం చదువుతువ్న సి.హెచ్ అభిరామ్ రజత పతకమును సాధించినట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకులు అన్నం శ్రీనివాస రావు తెలిపారు. డిసెంబర్ ,2025లో హైదరాబాద్‌లో జరగబోయే నేషనల్ చాంఫియన్‌షిప్ పోటీలకు పందరబోయిన భాను రేఖ పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. పందరబోయిన భాను రేఖ, ఎస్.కె. షాహిద్, సి.హెచ్ అభిరామ్ రాష్ట్ర స్థాయి తెక్వాండో పోటీలలో పతకములను సాధించిన సందర్భముగా సి.ఎస్.ఇ విభాగాధిపతి డాక్టర్ పి. హరిణి, ఐ.ఒ.టి విభాగాధిపతి డాక్టర్ ఎస్. ఇంద్రనీల్, ఎస్. అమరనాథ్, ఇన్‌చార్జి (ఫస్ట్ ఇయర్) డా డాక్టర్ సి. సుబ్బారావు, (డైరక్టర్, అక్రిడిటేషన్స్), ఆర్. వి. రమణమూర్తి, మేనేజర్ (అడ్మినిస్ట్రేషన్), కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు , వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, మరియు విద్యార్థిని విద్యార్థులు విజేతలకు అభినందనలు తెలిపారు.



## స్వాములకు బిక్షవసతి అభినందనీయం

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురంలోని పామూరు వెళ్లే రహదారి నందుగల అయ్యప్పస్వామి పీఠం నందు అయ్యప్ప, శివ, ఆంజనేయ, భవానీ, గోవింద మాలధారణ స్వాములకు సిఎస్ పురం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్థుడు, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు వడ్లమానినారాయణాచారి శ్రీమతి ఆదినారాయణమ్మ దంపతులు కుమారుడు ఆరుద్ర శుక్రవారం బిక్షవసతి కల్పించారు. ఈసందర్భంగా పీఠం గురుస్వాములు బిక్షదాత నారాయణాచారి కుటుంబసభ్యులను పీఠం శేషవస్త్రంతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాలధారణ స్వాములు, బిక్షదాతలు, స్థానికులు ఉన్నారు.



## నకిలీ సిగరెట్లు పెట్టెలు పట్టివేత

రేపల్లె, మేజర్‌న్యూస్: కంటైనర్ లో 60 లక్షలు విలువ చేసి నకిలీ సిగరెట్లను రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకున్నామని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లిఖార్జున రావు శుక్రవారం తెలిపారు. వచ్చిన సమాచారం మేరకు ది 20 వ తేదీన రాత్రి 9 గంటలకు రేపల్లె నుండి హైవే ఎంట్రెన్స్ వద్ద వాహనములు తనికి చేయుచుండగా అనుమానాస్పదముగా వెళుతున్నకె ఏ 04 ఏసి 9242 నంబరు గల కంటైనర్ను ను ఆపి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం , జీఎస్టీ విభాగం, రెవెన్యూ అధికారులు సమక్షంలో తనిఖీ చేయగా అందులో సుమారు 60 లక్షల రూపాయలు నకిలీ సిగరెట్లు ఉన్నట్లు, వాటికి సంబంధించి ఎలాంటి జిఎస్టి గాని ఎలాంటి బిల్లులు గాని చెల్లించనట్లుగా గుర్తించిన ట్లు గా తెలిపారు . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సి ఐ తెలిపారు.



## కాపునాడు స్వర్ణోత్సవ సభకు ఆహ్వానం

తాళ్ళురు, మేజర్‌న్యూస్: కాపునాడు స్వర్ణోత్సవ సభ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా కాపునాడు కమిటీ తాళ్లూరు మండలంలో పర్యటించారు తూర్పు గంగవరం గ్రామంలో కాపు సీనియర్ నాయకులు కనిగంటి వెంకటేశ్వర్లు మరియు బద్దుల శ్రీనుకు ఈనెల 30వ తేదీ జరుగు కాపునాడు సభకు కాపులందరూ తరలిరావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు పోగులు మల్లికార్జున రావు మరియు జనరల్ సెక్రెటరీ దాసరి పిచ్చయ్య జిల్లా కాపు సీనియర్ నాయకులు చెన్ను రఘురాం మూర్తి, పిండికూరి కోటేశ్వరరావు, ప్రకాశం జిల్లా కాపునాడు ఉపాధ్యక్షులు చెంగల శెట్టి సుధాకర్ బాబు, జిల్లా జాయింట్ సెక్రెటరీ గారా నారాయణ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ శెట్టి విజయ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీకి పవన్‌కుమార్ ఎంపిక



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాల విద్యార్థుల కోసం వినూత్నంగా మాక్ అసెంబ్లీ అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం అయినదని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సుధాకర్ పేర్కొన్నారు. అందులో భాగంగా మొదట పాఠశాల స్థాయిలో విద్యార్థులను ఎంపిక చేసి తదుపరి మండల స్థాయిలో ఎంపిక చేసి ఆ తదుపరి నియోజకవర్గానికి ఒకరిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అలా రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల నుండి 175 మంది విద్యార్థులు ఎంపిక చేసి వీరిని ఎమ్మెల్యేలుగా మంత్రులుగా స్పీకర్గా కూర్చోబెట్టి మాక్ అసెంబ్లీ అనే కార్యక్రమం ఈనెల 25వ తేదీన అమరావతిలో నిర్వహించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జరుగుమల్లి విద్యార్థి ఎం.పవన్ కుమార్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థి కొండేపి నియోజకవర్గం తరపున ఎంపిక కావడం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సుధాకర్ రావు పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా ఆ విద్యార్థిని అభినందనలు తెలపడం జరిగిందని తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఆథ్లెటిక్స్‌కు ఎంపికైన విద్యార్థులు



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఒంగోలు జవహర్ నవోదయ పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పందిళ్ళపల్లి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎన్. సందీప్ (హైజంప్), అబ్బు పూజిత (హేమర్ త్రో) అండర్-17 విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 24న వినుకొండలో జరగనున్నట్లు ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి, పిఈటి తోట వెంకటేశ్వర్లు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి: డీఎస్పీ




కనిగిరి, మేజర్‌న్యూస్: పోలీస్టేషన్‌లలో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ అన్నారు. శుక్రవారం కనిగిరి, పామూరు, కొండేపి సర్కిళ్లు పరిధిలోని పోలీస్టేషన్ రైటర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ స్టేషన్ రికార్డులు, ఎఫ్ఐఆర్, జీడి ఎంట్రీలు, కేసు డైరీలు నవీకరణ, కోర్టు పత్రాలు సిద్దీకరణ, పెండింగ్ ఫైళ్లు ప్రాసెసింగ్ వంటి అన్ని పరిపాలనా బాధ్యతలను క్రమబద్ధంగా, తప్పులు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్‌లలో ఉన్న పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేయడంతోపాటు పై అధికారుల సూచనలు ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించేందుకు రైటర్లు నిబద్ధతో వ్యవహరించాలని సూచించారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు




ఒంగోలు, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరుపున కర్నూల్ లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడ బి.కాటమ్ రాజు మరియు టి. చందు (అండర్ -14) వైజాగ్ లో ఈ నెల 27 వ తేదీ నుండి 29 వ తేదీ వరకు జరిగే ఖో-ఖో ఆటల పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నహీదా మేడమ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన చేసి పాఠశాల ప్రతిష్టను పెంచాలని ఆకాంక్షించారు.

# మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

- సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత
- మత్స్యకార సహకార సంఘాలను బలోపేతం కోసం కృషి
- ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకల్లో మంత్రి డాక్టర్ స్వామి
- త్వరలో పల్లెపాలెంలో ఫిషింగ్ హార్బర్ పనులు: దామచర్ల







ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి కీలక ఆదాయ వనరుగా మత్స్య సంబంధ కార్యక్రమాలను విస్తృతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో ఘనంగా జరిగాయి. జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు, మేయర్ గంగాడ సుజాత, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు జి.పేరయ్య, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఆర్.వెంకట ట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మత్స్య ఆదాయం ఆర్జనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఆక్వాకల్చర్‌లో ఒక్కో యూనిట్ రూ.1.5 చొప్పున విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఉప్పాడలో మత్స్యకారుల ఆందోళనను పరిగణలోకి తీసుకుని వారి భూములను ప్రభుత్వం వెనక్కి ఇచ్చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. మత్స్యకార సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ వేట నిషేధ సమయంలో రూ.20 వేల ఆర్థిక సహాయం అందించడంతో పాటు తాజాగా వచ్చిన మొంథా తుఫాన్ సమయంలోనూ మరిన్ని నిత్యవసర సరుకులను ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. బాధితులందరికీ పూర్తిస్థాయిలో పరిహారం అందేలా చూస్తామని స్పష్టం చేశారు. ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచడాన్ని ఆయన ప్రస్తావించారు. పల్లెపాలెంలో త్వరలోనే ఫిషింగ్ హార్బర్ పనులు కూడా మొదలు పెడతామని చెప్పారు. మడనూరు - గుండమాల బీచ్ రోడ్డును సుందరంగా అభివృద్ధి చేస్తామన్నారు. స్థానిక మత్స్యకారులకు తమిళనాడు మత్స్యకారుల నుండి ఎదురవుతున్న సమస్యను పరిష్కరించేలా గత ఏడాదే ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేఖ రాసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మత్స్యకారులకు ఇళ్ల స్థలాల సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన ఏడుగురు మత్స్యకారుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల విలువైన బ్యాంకు చెక్కును ఈ కార్యక్రమంలో అతిథులు అందించారు. పదిమంది మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు, ఐదుగురికి జిపిఎస్ సెట్లు, ఇద్దరికి పడవలు, ఇంజిన్లు, వలలను కూడా ప్రదానం చేశారు.



## సీఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందజేసిన మారిటైం బోర్డు చైర్మన్ సత్య

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

కాకినాడలో నిర్మించిన నాలుగు ఆఫ్‌షోర్ నౌకల కమిషనింగ్ వేడుక, తొలి ఎలక్ట్రిక్ టగ్ స్టీల్ కట్టింగ్‌కు సీఎం నారా చంద్రబాబు నాయుడును ఆహ్వానిస్తూ, ఏపి మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, సాన్ మారిటైం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ షేక్ అహ్మద్‌అలిషా మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. నవంబర్ 29 కాకినాడ పోర్టు వద్ద జరగనుందని పేర్కొన్నారు. కాకినాడలో పూర్తిగా మేక్ ఇన్ ఇండియాలో భాగంగా నిర్మించిన నాలుగు నౌకలు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమ రంగంలో మైలురాయిగా నిలుస్తాయని అని చైర్మన్ సత్యనారాయణ తెలిపారు. మొదటి ఎలక్ట్రిక్ టగ్ నిర్మాణం తూర్పు తీరంలో షిప్‌బిల్డింగ్ అభివృద్ధికి కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకకు కేంద్ర పోర్ట్స్, షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ కూడా హాజరుకానున్నట్లు వెల్లడించారు. స్థానిక మత్స్యకార యువతకు శిక్షణ-ఉపాధి కల్పించడం, కాకినాడను షిప్‌బిల్డింగ్ శక్తి కేంద్రంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా సాన్ మారిటైం ఇండియా పనిచేస్తోందని సంస్థ డైరెక్టర్ అలిషా చెప్పారు. 'ముఖ్యమంత్రి హాజరు ఆంధ్రప్రదేశ్ సముద్ర పరిశ్రమకు ప్రోత్సాహకరంగా నిలుస్తుందని వారు తెలిపారు.



## బిపిఎస్‌పై అవగాహన కల్పించాలి

**ఎల్‌టిపిల సమావేశంలో కమిషనర్ వెంకటేశ్వరరావు**

ఒంగోలు, కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బిపిఎస్), లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్)లపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు కోరారు. నగరంలోని లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్‌టిపి)లతో శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనధికారిక కట్టడాలను క్రమబద్ధీకరించుకునేందుకు గాను ప్రభుత్వం బిపిఎస్‌ను తీసుకు వచ్చిందని వివరించారు. ఈ పథకం కింద అనుమతి లేని కట్టడాలు, అనుమతి ఉండి అందుకు విరుద్ధంగా కట్టిన కట్టడాలను క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ పథకాన్ని ఒంగోలు నగర ప్రజలు వినియోగించుకుంటే నగరపాలక సంస్థకు రూ. 70 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా మరో రూ. 30 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. మొత్తంగా రెండు పథకాల ద్వారా నగరపాలక సంస్థకు రూ. 100 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. బిపిఎస్ ,ఎల్ఆర్ఎస్ పథకాల మీద ప్రజలకు ఎల్టీపీలు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పథకాలను వినియోగించుకుంటే వారికి కలిగే ప్రయోజనాలను క్షుణ్ణంగా తమ వద్దకు వచ్చే దరఖాస్తుదారులకు వివరించాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా బిపిఎస్, ఎల్ఆర్ఎస్ పథకాలను విజయవంతం చేయడానికి ఎల్టిపిలు అంతా తమ సహకారాన్ని అందించాలని కోరారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రాంభూపాల్ రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జెడ్ సుధాకర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాబురావు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రసూల్, రెవెన్యూ అధికారి భాస్కర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు , ఎల్టీపీలు పాల్గొన్నారు.

## వదిలే ప్రసక్తే లేదు

**మొదటి పేజీ తరువాయి** విషయాలు త్వరలోనే బయటకు వస్తాయని చెప్పారు. అవినీతిలో ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే వారిని సస్పెండ్ చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. అవినీతికి సంబంధించిన అన్నీ విషయాలను పారదర్శకంగా ప్రజలకు త్వరలోనే తెలియజేస్తామని పేర్కొన్నారు. వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత తమ మీద ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## వరి ధాన్య సేకరణకు రైస్ మిల్లర్స్ సహకరించాలి: జెసి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో వరి ధాన్య సేకరణకు రైస్ మిల్లర్స్ సహకరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ కోరారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో జిల్లాలో వరి ధాన్యం సేకరణపై పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్‌లో 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరణ లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన చెప్పారు. జిల్లాలో రైస్ మిల్లర్ల ప్రతినిధులు ధాన్య సేకరణకు రైస్ మిల్లులను సిద్ధం చేసుకోవాలని ఆయన చెప్పారు. వరి ధాన్య సేకరణకు అవసరమైన ఖాళీ గోతాలను సిద్ధం చేసుకోవాలని ఆయన చెప్పారు. వరి ధాన్య సేకరణకు అవసరమైన బ్యాంక్ గ్యారంటీలను ప్రభుత్వానికి ఇవ్వాలని ఆయన చెప్పారు. జిల్లాలో 44 రైతు సేవ కేంద్రాల ద్వారా 26 ప్రాథమిక సహకార సంఘాల ద్వారా వరిధాన్యం సేకరణ చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో ధాన్యం సేకరణకు అవసరమైన సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ డి.ఎం వరలక్ష్మి, డి.ఎస్.ఓ పద్మశ్రీ, రైస్ మిల్లర్ల ప్రతినిధి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



బాల్య వివాహాల రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాల్సిన బాధ్యత విద్యార్థినీలందరిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల ముగింపు స్థానిక బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం జరిగింది. 'ప్రతి బిడ్డకు-ప్రతి హక్కు' అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. విద్యార్థినుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాల్య వివాహాలు అడ్డుకున్న అంగన్వాడీ కార్యకర్తలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలంటే సామాజిక ఎదుగుదల చాలా ముఖ్యమని చెప్పారు. బాగా చదవండి, సమాజంలో పరిస్థితులపై అవగాహన పెంపొందించాలన్నారు. బాలల హక్కులు పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయని చెప్పారు. 18 ఏళ్లు దాటిన తర్వాతనే యువత పెళ్లి చేసుకోవడం చాలా మంచి పరిణామం అన్నారు. తల్లిదండ్రులే మీ జీవితాలకు స్ఫూర్తి కావాలని, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ మంచి స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో పురుషోత్తం, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని రాజదిబోరా, వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 'ధార్తీ మాతా బచావో అభియాన్' పటిష్టంగా అమలు చేయాలి: కలెక్టర్ పి.రాజాబాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి 'ధార్తీ మాతా బచావో అభియాన్' (భూమి మాత రక్షణ కార్యక్రమం-5050) కార్యక్రమం కింద 'ధార్తీ మాతా బచావో నిగ్రాణి సమితి'ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఛాంబర్లో అధికారులతో సమావేశమై ధార్తీ మాతా బచావో అభియాన్' విధివిధానాలపై సమగ్రంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధార్తీ మాతా బచావో అభియాన్' కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశించిన విధంగా గ్రామ, సబ్ డివిజన్, జిల్లా స్థాయిలో ధార్తీ మాతా బచావో నిగ్రాణి సమితిలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, పకృతి వ్యవసాయ అధికారి సుభాషిని, మార్కెట్ అధికారి శ్రీహరి క్రిష్ణ, జిల్లా సహకార శాఖాధికారి శ్రీలక్ష్మి, ఫెర్టిలైజర్స్ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి** వేట నిషేధ భృతిని 20వేల రూపాయలు అందిస్తోందన్నారు. వేటకు వెళ్లే మత్స్యకారులకు బీమా సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు. తుఫాను సమయంలో మత్స్యకారులకు భృతి, నిత్యవసర సరుకులు పంపిణీతో పాటు అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని మంత్రి డా.డోల శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ లక్ష్మీప్రసన్న, మత్స్య శాఖ జెడి శ్రీనివాసరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు



బాపట్ల, మేజర్‌న్యూస్: పురపాలక కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలో విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ ప్రత్యేక తనిఖీలు శానిటరీ ఇన్స్పెక్టర్లు సి.హెచ్. కరుణ, సయ్యద్ నజీర్ ఆధ్వర్యంలో పబ్లిక్ హెల్త్ సిబ్బంది సమన్వయంతో పట్టణంలోని సూర్యలంక రోడ్, జీబీసీ రోడ్, రథం బజార్ ప్రాంతాలలో నిర్వహించడం జరిగింది. తనిఖీల సందర్భంగా నిషేధాన్ని పట్టించుకోకుండా ప్లాస్టిక్ బ్యాగులు, ఇతర సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను అమ్మిన, నిల్వ చేసిన అనేక దుకాణాల నుండి సుమారు 10 కిలోల నిషేధిత ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. తనిఖీల అనంతరం కమిషనర్ జి. రఘునాథ రెడ్డి శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఉల్లంఘన చేసిన దుకాణ యజమానులపై చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి ఎవరు మినహా యింపు కాదని,వ్యాపారవేత్తలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని,ఇకపై ఎక్కడైనా ప్లాస్టిక్ అమ్మకం, నిల్వ లేదా వినియోగం కనిపిస్తే భారీ జరిమానాలు విధించడం మాత్రమే కాకుండా, అవసరమైతే దుకాణ లైసెన్స్ రద్దు వరకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అలాగే కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు



## బాధిత కుటుంబానికి జనసేన ప్రగాఢ సానుభూతి

బాపట్ల, మేజర్‌న్యూస్: క్యాన్సర్ వ్యాధితో ఇటీవల మృతి చెందిన బాపట్ల నియోజకవర్గ కొండుబొట్లు వారిపాలెం గ్రామానికి చెందిన జనసైనికుడు కూనపురెడ్డి ఉమామహేశ్వరరావు కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించిన జనసేన నాయకులు విన్నకోట సురేష్ తన జీవితంలో చివరి కోరికగా జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలవాలని ఆశపడ్డారు. అయితే ఆ కోరిక నెరవేరకుండానే ఆయన మరణించడం జరిగింది. ఉమామహేశ్వరరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్, వారి కుమారుడి చదువు బాధ్యతను తీసుకున్నారు. అలాగే నల్లమోతు వారి పాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకులు గరిగంటి సుధీర్, గ్రామ పార్టీ అధ్యక్షులు గరిగంటి శ్రీనివాసరావు, సాయంతో కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ జనసేన మండల అధ్యక్షుడు దాసరి ఏసుబాబు, కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, నల్లమోతు వారి పాలెం జనసైనికులు తాండ్ర రాధాకృష్ణ, సాయిన రాంబాబు, గుర్రాల వెంకట రామారావు, తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్రవాహనదారులకు సిఐ రాంబాబు కౌన్సిలింగ్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు, బాపట్ల డి.ఎస్.పి రామాంజ నేయులు సూచనల మేరకు శుక్రవారం బాపట్ల పట్టణంలో అతివేగంతో వాహనాలు నడపడం,రాష్ డ్రైవింగ్,హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు డ్రైవింగ్ చేయడం ద్వారా ఏ విధంగా యాక్సిడెంట్ అవుతున్నాయో,ఈ రోడ్డు ప్రమాదాల వలన యువత తమ భవిష్యత్తును ప్రాణాన్ని ఏ విధంగా కోల్పోతున్నారు అనే అంశాల పట్ల , వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి శుక్రవారం పట్టణ సిఐ రాంబాబు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమం వల్ల ఇటీవల చీల్ రోడ్డు సెంటర్లో హెల్మెట్ ధరించడం వల్ల ఒక కుటుంబం రోడ్డు ప్రమాదం నుండి బయటపడిందని, బాపట్ల టౌన్ లో ప్రతి సెంటర్ లోనూ యువతకు దిశా నిర్దేశాలు చేస్తూ అవగాహన కార్యక్రమాలు చేస్తూ,రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కృషి చేస్తున్నామని సిఐ రాంబాబు తెలిపారు.

## పురుగుమందులు పిచికారిపై అవగాహన



రేపల్లె, మేజర్‌న్యూస్: వరి పంటలో పురుగుమందులు డ్రోన్ ద్వారా పిచికారి చేయుట గురించి అవగాహన కార్యక్రమం ప్రదర్శన నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని అరవపల్లి చాట్రగడ్డ గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంటలో పురుగుమందులు డ్రోన్ ద్వారా పిచికారి చేయు ట గురించి అవగాహన కల్పించి అనంతరం ఏవో మాట్లాడుతూ అరవపల్లి గ్రామంలో డ్రోన్ ద్వారా పురుగుమందులు పిచికారి పైన ప్రదర్శన నిర్వహించడం జరిగిందని వాటి ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాల్లో స్ప్రే చేయడం వల్ల సమయం ఆదా అవుతుంది నూతన టెక్నాలజీ ద్వారా రైతులకు సమయం పెట్టుబడి తగ్గడానికి ఉప యోగపడుతుందని తెలిపారు. అలాగే నానో యూరియా నానో డీఏపీ వలన రైతులకు సాగు ఖర్చు తగ్గి అధిక ఆదాయం వస్తుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సేవా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మణ్ సాయి, బిందు వ్యవసాయ విస్తరణ అధికారి సుమంత్ గ్రామ రైతులు నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం

బాపట్ల టౌన్ , మేజర్‌న్యూస్: బాపట్ల రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ముందుకు వెళ్తున్నామని సభ్యుడు పులిపాటి అమ్మయ్య అన్నారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాపట్ల గుంటూరు రహదారిలోని బిడ్డి వద్ద రోడ్డు ప్రమాదాలకు గురి కావొద్దు అంటూ హెచ్చరిక బోర్డును శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ బాపట్ల పరిసర ప్రాంతాలలో రోజురోజుకు ప్రమాదాలు అధికమవుతున్నయని వాటిని నివారించేందుకు మా ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో ప్రమాదాలను నివారించేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గుంటూరు – బాపట్ల రహదారిలో మా సభ్యులు పులిపాటి అమ్మయ్య ఆర్థిక సహాయంతో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశామని, బాపట్ల – కర్లపాలెం రహదారి, సూర్యలంక బాపట్ల రహదారి, బాపట్ల – చీరాల రహదారిలో మరిన్ని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు విశేష కృషి చేస్తున్నారని వారికి చేదోడుగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ మరింత కృషిచేసి ప్రమాదాలను నియంత్రణ చేసి ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, షేక్ సుభాని, భీమా కోటేశ్వరరావు, ఏసోబు, తన్నీరు గోపి, బండ్రెడ్డి అంకమ్మరావు, పెద్దమళ్ళు శ్రీకాంత్, నరాలశెట్టి సుబ్బారావు, బొట్టు కృష్ణ, యాసం రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారికపై రెండు రోజుల ప్రాక్టికల్ శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల నందు చిరుధాన్యాల ప్రాసెసింగ్ ద్వారా మహిళా సాధికారత పై రెండు రోజుల ప్రాక్టికల్ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళల ఆర్థికసాధికారతను పెంపొందించటం చిరుధాన్యాల విలువ వృద్ధి ఉత్పత్తుల తయారీపై ప్రాక్టికల్ జ్ఞానాన్ని అందించటం లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుంది. డీన్ స్మిత్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చిరుధాన్యాలకు ఉన్న డిమాండ్ ఆరోగ్యం పరిరక్షణలో వాటి ప్రాముఖ్యత గ్రామీణ మహిళలు చిన్న స్థాయి యంత్రాలు ఉపయోగించి ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పరచుకొనే అవకాశాలపై వివరించారు. దేశంలో మిల్లెట్లకు పెరుగుతున్న డిమాండ్ వాటి పోషక విలువ వృత్తి ఉత్పత్తుల రూపంలో మార్కెట్ విస్తరణకు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పార్థసారధి మాట్లాడు తూ SEARCH సమస్త గ్రామీణ మహిళల సాధికారత కోసం మిల్లెట్ ఆధారిత వ్యాపార అవకాశాలను విస్తృతంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రాసెసింగ్ నిపుణులు డాక్టర్ విష్ణువర్ధన్, శిక్షణలో భాగంగా చిరుధాన్యాలతో మట్టి బేడ్లు తీయు యంత్రము మిల్లెట్ సుభ్రీకరణ గ్రేడింగ్ D husking శుభ్రపరచిన చిరుధాన్యాల ఉత్పత్తులను ప్యాకేజింగ్ చేయడం పిండుల తయారీ విలువ వృద్ధి ఉత్పత్తుల డెవలప్మెంట్, మార్కెటింగ్ వ్యూహాలపై ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు డాక్టర్ జి.రవిబాబు డాక్టర్ బి శ్రీనివాసులరెడ్డి డాక్టర్ కెవిఎస్ రామిరెడ్డి డాక్టర్ ఎస్ విష్ణువర్ధన్ డాక్టర్ కే లావణ్యతదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి కొత్త పనులపై గ్రామసభలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2026 సంవత్సరాలకు సంబంధించి మహాత్మా జాతీయ ఉపాధి హామీ పనులకు కొత్త పనులు గుర్తించడం కోసం గ్రామాల గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఈసీ కోటేశ్వరరావు పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని నరసింగోలు చిలుకూరుపాడు గ్రామాలలో ఉపాధి పనులపై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సభలు ఏపీవో జ్యోత్స్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉపాధి పనులు ప్రజలకు ఉపయోగపడే పనులు గుర్తించాలని నర్సింగ్ గ్రామ మాజీ సర్పంచ్ పి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ రెండు గ్రామాలకు 90 పనులు గుర్తించడం జరిగింద న్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## భూసార పరీక్షలపై అవగాహన

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో జవహర్ నవోదయ విద్యాలయం నందలి 9వ తరగతి విద్యార్థులకు స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం గురించి శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి.జ్యోత్స్న మాట్లాడుతూ నేల ఆరోగ్యం ప్రాముఖ్యత గురించి వివరించారు. ఒంగోలు భూసార పరీక్షా కేంద్రం ఏ.ఒ డి.స్వరూప మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ, పరీక్షా విధానం, మొబైల్ అప్లికేషన్, టెస్టింగ్, పరికరాలు, పనిచేసే విధానం గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి శేషమ్మ, మట్టి నమూనా సేకరించే డెమో గురించి వివరించి, చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, టీచర్స్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వాహణపై ప్రత్యేకదృష్టి పెట్టాలి: స్పెషలాఫీసర్ శ్రీనివాసరెడ్డి



సిఎస్ పురం,మేజర్‌న్యూస్: గ్రామాల్లో పారిశుధ్య నిర్వాహణపై అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేకదృష్టి పెట్టాలని డివిజనల్ అభివృద్ధి అధికారి,మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కంభంపాడు పంచాయతీలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామంలో రహదారుల వెంబడి చెత్తాచెదారం లేకుండా చూడాలని అదేవిధంగా డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిల్వలు లేకుండా ప్రత్యేకదృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర లక్ష్యసా ధనకు ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వ యంగా కృషిచేసి స్వచ్ఛగ్రా మాలుగా తీర్చిద్దేదుకు ప్రతిఒక్కరు భాధ్యతగా కృషిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో స్పెషలాఫీసర్ కె.శ్రీని వాసరెడ్డి, ఎంపిడిఓ ప్రతాప్ రెడ్డి,డిప్యూటీ యంపీడీఓ రమణయ్య,ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది,స్థానికులు ఉన్నారు.



## తిమ్మాయపాలెంలో శానిటేషన్

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలంలో విజువల్లి క్లీన్ విలేజ్ కింద తిమ్మాయిపాలెం గ్రామపంచాయతీని ఎంపిక చేయడమైనది. ఆ మేరకు శుక్రవారం ఉదయం 6 గంటల నుండి మండలంలోని అందరూ పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రాలు, షెడ్ మిత్రాలు తిమ్మాయపాలెం నందు హాజరై గ్రామం మొత్తమును క్లీన్ చేయించడం అయినది. రోడ్లను శుభ్రపరచుట, సైడ్ కాలవల్లో పూడిక తీయుట, రోడ్డుకు ఇరువైపులా పిచ్చి చెట్లు తొలగించుట చేసి విజువల్లి క్లీన్ విలేజ్ గా చేయడమైనది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు డిప్యూటీ సీఈఓ పి బాలమ్మ మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమము ఎంపీడీవో పర్యవేక్షణలో, డిప్యూటీ ఎంపీడీవో ఆధ్వర్యంలో మండలంలోని అందరూ పంచాయతి సెక్రటరీలు, గ్రామ సర్పంచ్ ఏ. హనుమయ్య పాల్గొని గ్రామస్తులు పాల్గొన్నారు.



## 65 ఏళ్లు దాటిన వారికి రేషన్ ఇంటికే అందాలి

- ఉల్లంఘించిన డీలర్లపై కఠిన చర్యలు
- డీలర్ల సమావేశంలో తహసీల్దార్ వాసుదేవరావు

పామూరు, మేజర్‌న్యూస్: 65 ఏళ్లు దాటిన వృద్ధులకు సంబంధించిన రేషన్ సరుకులు ఇంటికి వెళ్లి పంపిణీ అందజేయాలని మండల తహసిల్దార్ ఆర్. వాసుదేవరావు అన్నారు. శుక్రవారం రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆర్.వాసుదేవరావు మాట్లాడుతూ 65 ఏళ్ల వయసు పైబడిన లబ్ధిదారులను ఎలాంటి కారణాలతోనూ షాపుకి రప్పిం చకూడదని ఇంటిలోనే సరుకులు అందించాలి అలా ఇవ్వకుండా షాప్ దగ్గర కు పిలిపించుకొని సరుకులు ఇస్తే 6ఎ కేసు నమోదు చేయమే కాకుండా క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని తహసిల్దార్ స్పష్టంగా ఆదేశించారు.రేషన్ సరుకు పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే ఎటువంటి చర్యలనూ సహించమని హెచ్చరించారు. ఒక్కో డీలర్‌పై ప్రత్యేక పర్యవేక్షణ పెడతామని ఏ ఒక్కఫిర్యాదు వచ్చినా అదే రోజు సస్పెన్షన్ జారీ చేస్తామని చెప్పారు. మరోవైపు మండలంలో పెండింగ్‌లో ఉన్న 1366 స్మార్ట్ కార్డుల పంపిణీని రెండు రోజుల్లో పూర్తి చేయమని డీలర్లపై చర్యలు తీసుకుంటామన్నారు.



## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం శాఖా గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. గ్రంథాల జాతీయవారోత్సవాలు గ్రంథ పాలకులు జి రామాంజనేయ నాయక్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక తహసిల్దార్ చీరాల కృష్ణమోహన్ మండల విద్యాశాఖ అధికారులు తులసి, మల్లికార్జున నాయక్, రాజశేఖర్ రెడ్డిలు, జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసులు పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు అందరూ స్థానిక గ్రంథాలయం ఉపయోగించుకుని ఎన్నో మంచి విషయాలు చదివి తెలుసు కోవాలని చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు అన్నారు. అనంతరం స్థానిక ప్రైవేటు విద్యా సంస్థలైన బాలవిహార్ కెనడీ పాఠశాలలకు చెందిన విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహసిల్దార్ కృష్ణమోహన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్య సాహితీవేత్త శ్రీ శ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య, ఉపాధ్యాయులు కే.పిచ్చయ్య, అనిల్ కుమార్, కె.వి.నాగేశ్వరరావు, ఏడుకొండలు, పి.సుధారాణి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిరాభివృద్ధిలో పరిశుభ్ర గ్రామం ప్రధానం: ఎంపిడివో

కొమరోలు, మేజర్‌న్యూస్: సుస్థిరాభివృద్ధిలో పరిశుభ్ర గ్రామం అనేది ప్రధానమైనదని ఎంపీడీవో సానికొమ్ము సత్యం శుక్రవారం ఏర్పాటుచేసిన ఎల్ఎస్‌డిజి థీమ్ 5 శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక డిప్యూటీ ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీలు ఎక్కడికక్కడే సుస్థిర అభివృద్ధి సాధించాలంటే ఎటువంటి లక్షణాలు ఏర్పరచుకోవాలి, ఆ లక్ష్యాలను చేరుకోవడానికి ఎటువంటి చర్యలు చేపట్టాలి అనే విషయంపై గ్రామపంచాయతీలో ఉన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రీన్ అంబాసిడర్‌లు అందరికి శిక్షణ ఇచ్చినట్లయితే సమన్వయంతో చర్చించుకొని, సుస్థిరాభివృద్ధి సాధించడానికి సులభతరం అవుతుందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మండల స్థాయిలో ఒకరోజు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఒకరోజు క్లాప్ మిత్రాలు, సంబంధిత సిబ్బంది అలాగే పొదుపు సంఘాలు, ఇతర స్వచ్ఛంద సంస్థలు ఇలా అందరికీ





గ్రామపంచాయతీ సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా శిక్షణ ఇచ్చినట్లయితే,ఆ గ్రామపంచాయతీలలో శిక్షణ పొందిన వీళ్లంతా కలసి సమన్వయంగా కృషిచేసి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధిస్తారని, తద్వారా గంగాదేవి పల్లె లాంటి ఆదర్శ గ్రామాలను తీర్చిదిద్దుకోవడం సాధ్యమవుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీల సర్పం చులు, పంచాయితీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొ న్నారు. అనంతరం జిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో డి.బ్రహ్మయ్య షెడ్ల వద్ద సెగ్రిగేషన్ చేయాల్సిన విధానాన్ని క్లాప్ మిత్రాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేపట్టాల్సిన పనులను వివరించడం జరిగింది. శిక్షణ కార్యక్రమానికి ముందు పరిశుభ్ర గ్రామం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గోపానిపల్లెను 14 వీధులుగా విభజించి, వీధి వీధికి అధికారులు, సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రాలు, రిసోర్స్ పర్సన్లు అందరూ కలిసి ప్రజలకు తడి పొడి చెత్తపై అవగాహన కలిగించడం, అలాగే గ్రామంలో ఉన్న చెత్తను, అపరిశుభ్రతను తొలగించడంలో భాగంగా గ్రామం మొత్తాన్ని శుభ్రపరచడం జరిగింది. కార్యక్రమంలో ఎంఆర్‌సి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రలు, ఎస్‌హెచ్‌జి రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై క్రాప్ మిత్రలకు శిక్షణ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పరిశ్రమల పరిశుభ్రతపై క్లాత్ మిత్రలకు శిక్షణ కార్యక్రమం మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో డిప్యూటీ ఎంపీడీవో వి.కామేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టారు. శుక్రవారం విజువల్లి క్లీన్ విలేజ్, గ్రీన్‌ను సమావేశం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బెల్లం నిర్మల సత్యానారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ గ్రామంలో అన్ని వీధులు రహదారులు బస్టాండు స్కూల్స్ అంగన్వాడి స్కూల్స్, దేవాలయాలు చర్చిలు, మసీదులు వాటర్ ట్యాంకులు దగ్గర నేలపావుల దగ్గర ఊరిలో ఉన్న అన్ని వీధుల్లో రోడ్డు రహదారులను మంది గ్రీన్ అంబాసిడర్ 37 క్రాప్ మిత్రలకు అన్ని చెత్త కుప్పలను నీటుగా తొలగించి అన్ని వీధుల వెంట బీజింగ్ పౌడర్లను చల్లించడం నీలా ట్యాంకులను క్లీనింగ్ చేయించి బీజింగ్ చెల్లించడం లాంటి కార్యక్రమాలు క్లాప్ మిత్రలచే చేయించారు. అనంతరం స్థానిక రైతు భరోసా కేంద్రంలో ఈ మండలంలోని పంచాయతీ పరిధిలో ఉన్న క్రాప్



మిత్రలకు శిక్షణ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శులతో శిక్షకులు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అనం తరం ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పంచాయతీ క్రాప్ మిత్రాలు ప్రతిరోజు చేయవలసిన విధులు ప్రతి ఇంటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త వేరేగా డబ్బాల వేసుకుని వాటిని వర్మి కంపోస్టులకు వినియోగించుకోవాలని విషయాన్ని కూడా గ్రామాల్లో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంవి రమణమూర్తి, పంచాయతీ కార్యదర్శులు, చింతలపాలెం గ్రామ సర్పంచ్ హరిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో ఎంపీడీవో తనిఖీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మొగళ్ళురు పల్లి ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డిగారి గంగాధర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఉపాధ్యా యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డిగారి గంగాధర్, ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాపాయిపాలెంలో 'క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్'

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పాపా యిపాలెం గ్రామంలో 'క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్' కార్యక్రమం భాగంగా శుక్రవారం మండల స్థాయి శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన డి.ఎల్.డి.ఓ కె. పద్మావతి మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు సానిటరీ సిబ్బంది ప్రతి మూల శుభ్రత చర్యలు చేపట్టారని, చెత్త సేకరణ, చెత్త వర్గీకరణ, ప్రజల్లో అవగాహనపై శిక్షణ ఇవ్వబడిందని



చెప్పారు.ఎంపీడీవో రాజేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారికి అల్పాహారం, భోజనం వసతి కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో టీ. వెంకటేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ పూర్ణిమ, సచివాలయ సిబ్బంది, మండలంలోని స్వీపర్లు, పులి హరికృష్ణ, పులి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పులి వెంకటనారాయణ, గవిని పోతురాజు, పెద్దపులి వెంకటేశ్వర్లు, బొమ్మిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## గొనసపూడిలో క్లీన్ అండ్ గ్రీన్

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం గొనసపూడి గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం భాగంగా శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ చేపట్టారు. గ్రామాన్ని జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ పైలట్ ప్రాజెక్టుగా రూపొందించి శుభ్రత కార్యక్రమాలు నిర్వహించినట్లు చీరాల డిఎల్డిఓ కె.పద్మావతి తెలిపారు.ఈ సందర్భంగా డిఎల్డిఓ కె.పద్మావతి, ఎంపిడిఓ కె.ధనలక్ష్మి, విక్రమ్ వెంకట్రావు, కోండ్రగంటి శ్రీహరి బాబు ఆధ్వర్యంలో చెత్త సంపద కేంద్రం, చెరువులు, రోడ్లు, డ్రెయినేజీలు తదితర ప్రాంతాలను శుభ్రం చేశారు. మొత్తం గ్రామ గృహాల నుండి చెత్తను సేకరించి రిక్షాలు, ట్రాక్టర్ల ద్వారా తరలింపు చేపట్టినట్లు వివరించారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానం, చెత్త సంపద కేంద్రాల వినియో గంపై ప్రజలకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. అనంతరం పారిశుద్ధ కార్మికులను సన్మానించి నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ కె.పద్మావతి, ఎంపిడిఓ కె.ధనలక్ష్మి, డిపిఆర్సి ప్రిన్సిపల్ డి.వెంకట్రావు, విక్రమ్ వెంకట్రావు, కోండ్రగంటి శ్రీహరి బాబు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## లారీ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపములో లారి వెనుక చక్రాల కింద పడి వృద్ధునికి తీవ్ర గాయాలు 108 వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు. గాయపడిన వ్యక్తి గిద్దలూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన జడ పోను



కాశయ్య వయసు 60 సంవత్సరములు లింగాపురం గ్రామం గౌడ కులమునకు చెందినవాడుగా తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

# పక్కాగృహాల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: గ్రామాలలో పక్కాగృహాలు మంజూరుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన యాప్ నందు నమోదు చేసుకోవాలని ఇళ్లు నిర్మించాలనుకునే లబ్ధిదారులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించినట్లు ప్రజలు ఉపయోగించుకోవాలని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పక్కాగృహాల మంజూరుకు లబ్ధిదారులు ఉపాధిహామీ పథకం జాబ్ కార్డు, ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా పాసుపుస్తకం తీసుకుని తమపరిధిలోగల గ్రామ సచివాలయంలో





ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను కలిసి నమోదు చేయించుకోవాలని లేనిపక్షంలో హౌసింగ్ ఎఇని సంప్రదించాలని తదుపరి గృహనిర్మాణ సంస్థ అధికారులు తమ ఇంటివద్దకు లేదా ఖాళీస్థలం వద్దకు వచ్చి నమోదు చేసుకుంటారని అన్నారు. పక్కాగృహాల మంజూరుకు స్వంతస్థలం ఉన్నాలేకున్నా పిఎంఏవై పథకం కింద నమోదు చేయించుకోవాలని ఈఅవకాశం ఈనెల 30వతేది వరకు మాత్రమే పక్కాగృహాల మంజూరుకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నట్లు లబ్ధిదారులు త్వరితగతిన తమ వివరాలు నమోదు చేయించుకుని స్వంతఇంటి కళ నెరవేర్చుకోవాలని అర్హత కలిగిన ప్రతిఒక్కరికి పక్కాగృహాలు మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకశ్రద్ధ పెట్టినట్లు ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బొబ్బూరిరమేష్,మన్నేపల్లి శ్రీనివాసులు ప్రజలకు ఒకప్రకటనలో తెలిపారు.



## కార్యకర్త పాడె మోసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని చీర్లదిన్నె గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ ,టీడీపి గ్రామ కమిటి అధ్యక్షులు అట్లా మల్లికార్జున్ రెడ్డి గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మల్లిఖార్జున్ రెడ్డి భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. శుక్రవారం మల్లిఖార్జున్ రెడ్డి అంత్యక్రియల్లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. మల్లిఖార్జున్ రెడ్డి పార్థివదేహం ఉంచిన పాడెను ఎమ్మెల్యే మోశారు. గ్రామంలో టీడీపి బలోపేతానికి తన గెలుపు కోసం మల్లిఖార్జున్ రెడ్డి చేసిన కృషిని ఈ సంధర్భంగా గుర్తు చేసుకున్నారు .టీడీపి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. మల్లిఖార్జున్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.

## పాముకాటుకు మాలధారుడి మృతి



కనిగిరి, మేజర్‌న్యూస్: పాము కాటుకు గురై అయ్యప్ప మాలధారుడు మృతి చెందిన సంఘటన నందనమారెళ్ల శివాలయంలో జరిగింది. పొదిలి మండలం అక్కచెరువు గ్రామానికి చెందిన బాగని సురేష్ (25) అయ్యప్ప మాల ధరించాడు. తన స్నేహితునితో కలిసి ఈనెల 19 న తమ గ్రామం నుండి బయలుదేరి భైరవకోన, మిట్టపాలెం నారాయణస్వామిలను సందర్శించుకుని అదే రోజు రాత్రి నందనమారెళ్ళ గ్రామం శివాలయంలో నిద్రిస్తుండగా సురేష్ పాము కాటుకు గురయ్యాడు. ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించినట్లు రాబడిన సమాచారం మేరకు కనిగిరి ఎస్సై టి.శ్రీరాం కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.




## సిఐకు జిటిఆర్ జన్మదిన శుభాకాంక్షలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి సిఐ ఖాజావలికి పుట్టినరోజు సందర్భంగా హనుమంతునిపాడు క్లస్టర్ ఇంచార్జి గాయం తిరుపతిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, గాయం కృష్ణారెడ్డి, మాసిపోగు ఎర్రయ్య, బాషా తదితరులు పాల్గొన్నారు.

## పశువుల సంరక్షణ, ప్రమాదాల నివారణపై అవగాహన



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థులు తమ అభ్యసనలో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ సేవాపథకం కార్యక్రమంలో శుక్రవారం పశువుల సంరక్షణ, పశువుల నుండి రహదారి ప్రమాదాల నివారణపై పశుపోషకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోవిలంపాడు,మిట్టపాలెం గ్రామాల్లో పశువైద్య సహాయకురాలు అమృత ఆధ్వర్యంలో పశువులకు రేడియం స్టిక్కర్లు బ్యాండులను కట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు పశుపోషకులకు రహదారిపై పశువులను విడవరాదని పశువుల అడ్డంగా రహదారిపై రావడం వలన వాహనదారులు అదుపుతప్పి గాయాలు జరగడం అదేవిధంగా పశువులు మృతి చెందడం జరుగుతుందని పశుపోషకులు తగు జాగ్రత్తలు తీసుకుని పశువులను సంరక్షించుకుని ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా రేడియం స్టిక్కర్ల వలన రాత్రివేళ పశువులను గుర్తించి ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని పశుపోషకులు బాధ్యతగా రేడియం స్టిక్కర్లు తగిలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం సమగ్రమైన చర్యలు పథకాలు ప్రవేశపెట్టిందని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య తెలియజేశారు. నిజాంపట్నం పంచాయతీ కోసూరువారిపాలెం లో యేమి నేడి నాగరాజు ప్రభుత్వ సహకారంతో నూతనంగా నిర్మించుకున్న మినీ గోకుల షెడ్డును శుక్రవారం సుబ్బయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడం పశువుల సంరక్షణలో శాస్త్రీయ పద్ధతులను విస్తరించడం లక్ష్యంగా ప్రభుత్వం మినీ గోకులాలను ఏర్పాటు ప్రోత్సహం అందిస్తుందన్నారు. ఈ మినీ గోకు లాలు ఏర్పాటు ద్వారా పశువులకు శుభ్రమైన వాతావరణం, విశ్రాంతి వంటి అవసరమైన సౌకర్యాలు లభిస్తాయని దీని ఫలితంగా పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు, ఏపీవో జై చందర్, టెక్నికల్ అసిస్టెంట్ జాఫర్, మురళి ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్త్రీ, పురుష సమానత్వ సాధనతోనే దేశాభివృద్ధి సాధ్యం




ఒంగోలు, మేజర్‌న్యూస్: సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు సమాన హక్కులు, సాధికారత కల్పించడం ద్వారానే సమాజం అన్ని రంగాల్లో ముందుకు పోయే అవకాశం ఉంటుందని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు కె. శ్రీదేవి అన్నారు. స్థానిక ఐద్వా జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల శిక్షణా తరగతులను శుక్రవారం ఆమె ప్రారంభించారు. శిక్షణా తరగతులకు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షర్మిల ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడుస్తున్నా పాలకులు మహిళా సాధికారతను కల్పించలేదని అన్నారు. ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా సమాజంలో ఉన్న మానవ శక్తినంతా వినియోగంలో తెచ్చుకోవాలని అన్నారు. సమాజంలో ఉన్న సగం మంది మహిళలకు విద్యా, ఉపాధి, పరిపాలన లాంటి అంశాల్లో అవకాశాలు లేకుండా చేస్తే సమాజం ఎలా అభివృద్ధి చెందుతుంది ఆమె ప్రశ్నించారు. స్వాతంత్రానికి పూర్వకాలం నుండే ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి లక్ష్యాలుగా అనేక ఉద్యమాలు సాగుతున్నాయని ఆమె గుర్తు చేశారు. ఆ ఉద్యమాల ఫలితంగానే ఈ మేరకైనా మహిళలు కొన్ని హక్కులు సాధించుకోగలిగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఐద్వా జిల్లా నాయకురాళ్ళు జి.ఆదిలక్ష్మి, కె.లక్ష్మీ ప్రసన్న, ఎస్కే నాగూర్ బి, కె.రాజేశ్వరి, బి.రాజ్యలక్ష్మి, బి.పద్మ, కె.ధనలక్ష్మి,పి.రత్నం, ఖాధరున్నీసా, యస్.కె. మస్తాన్ బి, పి.ప్రేమలత, కె.రత్తమ్మ, యస్.డి. అమీరున్నీసా, కె.శాంతకుమారి, ప్రమీల, యస్.డి.రమీజ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అకడమిక్ ఫోరం సభ్యులుగా మొర్రి పిచ్చయ్య



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన రాష్ట్ర ఉత్తమ హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ పిచ్చయ్య ను డిస్ట్రిక్ట్ అకాడమిక్ ఫోరం సభ్యులుగా ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారు. వీరు కొమరోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీనగరంలో హిందీ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. డ్యూటీ నిర్వహణలో భాగంగా జిల్లాలోని పాఠశాలల విద్యా ప్రమాణాలను పర్యవేక్షించి మెరుగు పరచడం, ఉపాధ్యాయులకు ఉత్తమ బోధనా పద్ధతులను తెలియజేయడం, మూల్యాంకన ప్రక్రియలను పరిశీలించి మెరుగుపరచడం, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసి అభివృద్ధికి చర్యలు రూపొందించడం, క్లస్టర్ కాంప్లెక్స్ శిక్షణ తరగతులు సజావుగా జరిగేందుకు అవసరమైన సలహాలు ఇవ్వడం, పర్యవేక్షించిన విషయాలను జిల్లా విద్యాశాఖ అధికారులకు పంపించడం జరిగిందన్నారు.



## టిడిపి నాయకున్ని పరామర్శించిన లలిత్‌సాగర్

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రాజంపల్లి గ్రామంలో టిడిపి నాయకులు ఫణిదపు వెంకట్రావు ఇటీవల కాలు ఆపరేషన్ చేపించుకొని విశ్రాంతి తీసుకుంటున్నరు. విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పరామర్శించి, ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ లలిత్‌తో పాటు మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, నీటిసంగం డీసీ అధ్యక్షులు కామిరెడ్డి వెలుగొండరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఫణిదపు వెంకట్రామయ్య, దామా కృష్ణ, సానే సుబ్బయ్య, రాజంపల్లి గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సబ్సిడీ దాణా పంపిణీ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ల గ్రామంలో పశుపోషకులకు ప్రభుత్వం అందిస్తున్న 50శాతం రాయితీపై దాణాను మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, పశువైద్యాధికారి డాక్టర్ కాశి విశ్వనాథ్ రెడ్డి పశు పోషకుల కు దాణా అందజేశారు. పశువుల ఆరోగ్యం కాపాడడానికి పౌష్టిక ఆహారం దాణా అత్యంత అవసరం అని. అలాగే రైతులకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం రైతుపై దాణా అందిస్తుందని కాశీ విశ్వనాథరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుంకర రాఘవరెడ్డి, ఎంపీటీసీ పాలపర్తి సుబ్బారావు, సొసైటీ చైర్మన్ బుర్రి అంజయ్య, గాలం శ్రీను, నూజిల్లపల్లి వెటర్నరీ అసిస్టెంట్ వరకుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సంపూర్ణ పారిశుద్ధ్యనికి చర్యలు తీసుకోవాలి

వేమూరు,మేజర్ న్యూస్: గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్య అమలుకు గ్రామపంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రవికుమార్ తెలియజేశారు. శుక్రవారం వేమూరు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో పరిశుద్ధ కార్యక్రమాల అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్యక్రమాలు అమలకు తీసుకుంటున్న చర్యలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల సారం సర్వేలను త్వరలో పూర్తి చేయాలని సిబ్బందికి వివరించారు ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరరావు, పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి నవరాణి సిబ్బంది ఉన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## మండలాల్లో బాలల హక్కుల వారోత్సవాలు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల పరిధిలోని ఎంపీపీ, జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో బాలల హక్కుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సార్డ్ సంస్థ ఆధ్వర్యంలో, ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీల్‌కుమార్ సూచనల మేరకు చిల్డ్రన్ బిలీవ్ సహకారంతో విద్యార్థుల కోసం ఆటపోటీలు, ఎస్ఏ రైటింగ్, డ్రాయింగ్ వంటి కాంపిటీషన్లు ఏర్పాటు చేశారు. విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులను అందజేశారు. గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే సోషల్ యాక్టివిటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ ఉద్దేశాన్ని వివరించిన ఎపియం మంద మరియబాబు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల్లోని విద్యార్థులకు విద్య, ఆరోగ్యం, వైద్య రంగాల్లో అన్ని విధాలా సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం బాలునాయక్, గంగుపల్లి హెచ్ఎం కె. వెంకటేశ్వరరెడ్డి, రవికుమార్, హర్షిత, ఎడ్డమ్మ, దేవయ్య, సార్డ్ బాలప్రకాశం టీమ్ సభ్యులు, డేవిడ్, నాగేంద్ర, చిన్నామీ, ధర్మ, దేవయ్య, గురవయ్య, హనుమంత్, అంజి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా అన్ని పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

# 23 నుంచి చందలూరు హైస్కూల్లో రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు

పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు మండలం చందలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు 69వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు జరుగుతాయని ఎస్ జి ఎఫ్ బాపట్ల జిల్లా సెక్రెటరీ కె. ప్రతిమ చెప్పారు. శుక్రవారం ఉదయం చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, అండర్-14, అండర్-17, అండర్-19, విభాగాల్లో బాల,బాలికల టీం ల సెలక్షన్లు జరుగుతాయని అన్నారు. ట్రెడిషనల్, ఏకపాద సికందాసనం, పూర్ణ చంద్రాసనం, కుకుటాసనం, వీర భద్రాసనం, ఉంటాయని, ఇవి కాకుండా ఆప్షనల్ గా మరో రెండు ఆసనాలు వేయాల్సి ఉంటుందని చెప్పారు. ఆర్టిస్టిక్ సింగిల్ 180



సెకండ్లలోపు వేయాలని మ్యూజిక్‌తో ఆసనాలు వేయాలని చెప్పారు. రిథమిక్ ఫెయిర్‌లో ఇద్దరు ఒకే రకమైన ఆసనాలు వేయాలని, మ్యూజిక్ లో ఒకరికొకరు తగలకుండా ఆసనాలు వేయలన్నారు.ఈ పోటీలకు రాష్ట్రంలోని 13ఉమ్మడి జిల్లాల నుండి సుమారు 450 మంది క్రీడాకారులు పాల్గొంటారని, 20మంది అఫీషియల్సు, 50మంది కోచ్ మేనేజర్లు పాల్గొంటారని చెప్పారు. 23వ తేదీ ప్రారంభం రోజు ఉదయం 10 గంటలకు అండర్-14, అండర్-17విభాగాల్లో దొరుకుతాయని ప్రతిమ చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చందలూరు గిరిజ మాట్లాడుతూ, చందలూరు గ్రామస్తుల సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈపాటికే పోటీలకు నిర్వహణకు సంబంధించి అన్ని కమిటీలు వేసామని, ఆయా కమిటీలు వారి వారి బాధ్యతలను నిర్వహిస్తు న్నారని అన్నారు. పోటీలలో పాల్గొనే ఆడపిల్లలకు ఆ మూడు రోజులు ఉండేందుకు గ్రామంలోని కొంత మంది ఇళ్లను ఇస్తున్నామని, మగ పిల్లలకు పాఠశాలలోనే వసతి సౌక ర్యం ఏర్పాటు చేస్తున్నట్లు గిరిజ తెలిపారు. ఈపోటీలను విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అడ్డగడ సుబ్బయ్య, పెంట్యాల రామలింగ స్వామి, ఉపాధ్యాయుడు రావి శ్రీనివాసరావు, ఇదుపులపాడు హైస్కూల్ పిఈటి రఘుబాబు, దైవాల రావూరు హైస్కూల్ పిడి కొండలరావు, పెదంబడపూడి హైస్కూల్ పిడి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమకు చంద్రబాబు పెద్ద పీట

### పశు పోషకులకు దాణా పంపిణీ చేసిన మండల టిడిపి అధ్యక్షులు




దర్శి మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పాడి పరిశ్రమకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపేట వేశారని మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని రామచంద్రపురం గ్రామంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆదేశాలతో మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు పశుపోషకులకు దానపంపిణీ చేశారు. పశువైద్యా ధికారి దేవా నాయక్, వెలుగొండ రెడ్డి, నాగిరెడ్డి, కోటేశ్వరమ్మ శ్రీజ ఆదిలక్ష్మి బాబురావు పాల్గొన్నారు.

## మొక్కల పైనే సమాజం మనగడ: ఏపిఓ మురళి



దర్శి, మేజర్‌న్యూస్: సమాజం అనగన మొక్కలపైన ఆధారపడి ఉందని అందులో భాగంగా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఏపీఓ బోయిన మురళి అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం కమ్యూనిటీ ప్లాంటేషన్ మొక్కల పెంపుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీఓ మురళి మాట్లాడుతూ ఉండాలంటే మొక్కలను పెంచాలని కోరారు. సింగన్నపాలెం రోడ్‌లో రోడ్డు కిరువైపులా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మార్తాల యల్ల మందరెడ్డి, ఈసీ ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాము కాటుకు యువకుడి మృతి

### అయ్యప్ప దీక్షలో ఉండగా చల్లగిరిగల వద్ద ఘటన

### చికిత్స అందించినా దక్కని ప్రాణాలు

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని అక్కచెరువు గ్రామానికి చెందిన యువకుడు భోగాని సురేష్ (25) పాముకాటుకు గురై మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. సురేష్ తన బంధువుతో కలిసి బుధవారం సి.ఎస్.పురం మండలం భైరవకోనకు వెళ్లారు. అక్కడ పూజా కార్యక్రమాలు ముగించుకొని తిరిగి ప్రయాణంలో అదే రోజు రాత్రి కనిగిరి మండలం చల్లగిరిగల వద్ద ఉన్న శివాలయం లో బస చేసిన సమయంలో పాము కాటు గురయ్యాడు. వెంటనే గుర్తించిన స్థానికులు సురేష్ ను పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించి చికిత్స పొందుతుండగా గురువారం ఉదయం కన్నుమూశారు . కనిగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని బంధువులు గ్రామానికి తీసుకుని వచ్చారు. ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా జర్నలిస్ట్ బడే జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్ :సూర్య దినపత్రిక విలేకరి ముల్లా బడే జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు, నాయకులు బడే జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి, కేకులు కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ళ, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, కోటి కాంతుల చిరునవ్వులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. బడే పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వారిలో వడ్డే వేణు, షేక్ హబీబ్, షేక్ అప్సార్, పింగళి భానుచందర్, కొండలు, నర్రా వెంకటేశ్వరరెడ్డి, కోవూరి శ్రీనివాసులు, షేక్ బాజీ, మోర శ్రీనివాసరెడ్డి,పిల్లి కొండలు, రామకోటి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పొదిలి శ్రీను, అశోకు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఉగ్ర నరసింహారెడ్డితోనే సాధ్యం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద గొల్లపల్లి రెవిన్యూ గ్రామంలో సోమిత్ర గ్రామసభలను శుక్రవారం సచివాలయం నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్న మన శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి మన నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందటానికి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన కృషికి మనము ఎన్నుదన్నుగా ఉండి ఇంకా ఎన్నో కార్యక్రమాలను నిర్వహించేందుకు మనమందరం సహకరించాలని అభివృద్ధిని చూసి రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో పిఎస్ రామకృష్ణ రెడ్డి, ఈఓఆర్డి గ్రామా టీడీపీ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, బూత్ ఇంచార్జీ పగడాల శ్రీనివాసరెడ్డి, వీరబ్రహ్మాచారి, వీఆర్వో బాదుర్ల కుటాగుండ్ల గ్రామా పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు టీడీపీ నాయకులూ పాల్గొన్నారు.

## పంగులూరులో క్లీన్ - గ్రీన్ విలేజ్ కార్యక్రమం



పంగులూరు, మేజర్‌న్యూస్: గ్రామాలను పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచడమే క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమం లక్ష్యమని ఎంపీడీవో స్వరూప రాణి అన్నారు. శుక్రవారం విజువల్లి క్లీన్ విలేజ్- క్లీన్ గ్రీన్‌ను మండల పరిధిలోని పంగులూరు గ్రామ పంచాయితీలో నిర్వహించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి ఆధ్వర్యంలో అన్నివీధులు, పార్కింగ్ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయములు, పాఠశాలలు, ఊరిలో వున్న రోడ్లు, రహదారులను 50 మంది గ్రీన్ అంబాసిడర్ లతో క్లీన్ చేయించి చెత్త కుప్పలను తొలగించి వీధుల వెంట బ్లీచింగ్ చల్లించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.స్వరూపరాణి , డిప్యూటీ ఎంపీడీవో కె.సుమంత్, పంగులూరు పంచాయితీ అభివృద్ధి అధికారి బి.రాంబాబు మండలంలోని ఇతర పంచాయితీ అభివృద్ధి అధికారులు, మండల నాయకులు రావూరి రమేష్ బాబు, బాచిన చౌదరి బాబు, గుడిపూడి రామారావు గ్రామ ప్రజలు మండలంలోని 50మంది క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గార్డ్స్ కు 1రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ఈ శిక్షణ కార్యక్రమంలో క్లీన్ & గ్రీన్ పంచాయితీ సాధనలో క్లాప్ మిత్రల కీలకపాత్రను తెలియజేశారు.

## శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న వరికుంట్ల అనిల్ దంపతులు



పొదిలి, మేజర్‌న్యూస్: కార్తీకమాసం చివరి రోజు శుక్రవారం శ్రీశైలం మల్లికార్జున స్వామిని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుట్ల, సురేష్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో స్పర్శ దర్శనం చేసుకుని కుంకుమ పూజ చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి కార్తీక దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో ఫణి కుమార్, పెనుగొండ స్వాతి, రావూరి సుబ్బారావు, సీతారామాంజనేయులు, మౌళిక జ్యోతి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.





# చేపల వేటే మత్స్యకారుల జీవనాధారం: డిఆర్ఓ గంగాధర్ గౌడ్

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రపంచ వ్యాప్తం గా మత్స్య ఉత్పత్తులు వెలికి తీయు మత్స్యకారులు, మత్స్య శ్రామకులు వారి సేవలు గుర్తింపు మరియు రాబోయే తరాలవారికి సముద్రం మరియు మం చినీటి వణరులను వారికి ఉపయోగపడే విధంగా ఉండేందుకు మత్స్యకార సంప్రదాయ పద్ధతులను మనమంతా గౌరవించాలని జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్వో) గంగాధర్ గౌడ్ తెలియజేశారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా శుక్రవారం మత్స్యశాఖ నిజాంపట్నం వారి ఆధ్వర్యంలో మూడవ సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిం చారు.ఆయన మాట్లాడుతూ మత్స్యకార జీవనోపాధిని మెరుగుపరచడం స్త్రీసాధికారతతకు పాటు పడటం కోసం తగు చర్యలు తీసుకొనుటకు చేపట్టవలసిన మత్స్యకారుల గురించి ప్రసంగిం చారు. టిడిపి నేత అనగాని శివప్రసాద్ మాట్లాడు తూ మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. మత్స్య సహకార సంఘాల బలోపేతానికి పీఎం ఎంఎస్ వై పథకం కింద రూ 20 పాయింట్ 32 లక్షల చెక్కు ను విడుదల చేశారు. అదేవిధంగా క్రాబ్ హ్యాచరీ నిర్మాణానికి అనుమతి పత్రం 15 మంది మత్స్యకా రు ఓలకు కిసాన్ క్రెడిట్ కార్డులు పంపిణీ చేశారు. సాంప్రదాయ వేట విధానం అయినా ఇసురు వల పోటీలను నిర్వహించి విజేత లకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ అగ్ని కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిహెచ్. పాపా రావు, టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, కృష్ణా డెల్టా నీటి తీరువ చైర్మన్ పి. మురళీధర్ రావు, తాసిల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎన్. నాగ లక్ష్మి, జడ్పిటిసి సభ్యులు ఎన్. సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామ కృష్ణ, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కన్నా భూశం కర్, ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు, శ్రీమతి సృజన, మెరైన్ సీఐ సురేష్ బాబు, మత్స్యశాఖ జిల్లా అధికారి కే. శ్రీనివాస్ నాయక్, డిడి. గాలిదేవుడు, ఏడిలు సైదా, కిషోర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాజర్ ఖాన్, అధికారులు, మత్స్యకారులు, మహిళలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలి

నిజాంపట్నం, మేజర్ న్యూస్: విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారులు ఆర్. శోభాచంద్, జి. శేషగోపాలం ఉపాధ్యాయులకు సూచించారు. శు క్రవారం మండలంలోని ఆముదాలపల్లి ఎంపీయుపిఎస్ పాఠశాలను వారు సందర్శించి ఉపాధ్యాయుల తో సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలలో సమస్యలు ఏమైనా ఉంటే వారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.



## నల్ల బర్లీ, తెల్ల బర్లీ పొగాకు సాగుపై అవగాహన

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తహసిల్దార్ వారి కార్యాల యంలో శుక్రవారం నల్ల బర్లీ, తెల్ల బర్లీ పొగాకు సాగుకు సంబంధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన జీవో నెంబర్ 740 గురించి వ్యవసాయ, రెవెన్యూ సిబ్బందికి తహసిల్దార్ నాగుల్ మీరా, వ్యవసాయ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 740 ప్రకారం నల్ల బర్లీ పొగాకు సాగు పూర్తిగా నిషేధంలో ఉన్నది అని, ఏ ఒక్క రైతు నల్ల బర్లీ పొగాకు సాగు చేయ కుండా చర్యలు తీసుకోవా లని సిబ్బందికి తెలియజేశారు. అలాగే తెల్ల బర్లీ సాగు చేయు రైతులు తప్పకుండా సంబంధిత ప్రైవేటు కంపెనీ ప్రతినిధి ద్వారా సాగు ఒప్పంద పత్రము కలిగి ఉండాలి అని తెలియజేశారు. ఈ సాగు ఒప్పంద పత్రం కలిగి ఉంటేనే రైతులకు భరోసా ఉంటుం దన్నారు. ఈ జీవో నెంబర్ 740 నిబంధనలు అమలు చేయ డానికి గ్రామ స్థాయిలో గ్రామ రెవెన్యూ అధి కారి, రైతు సేవ కేంద్ర సిబ్బంది, అలాగే మండల స్థాయి కమిటీ సభ్యులు అయినటు వంటి తాసిల్దార్, వ్యవసాయ అధికారి, సబ్ ఇన్స్పెక్టర్, వైద్యాధికారి రైతులకు అవగాహన కల్పిం చాలి అని తెలిపారు. ఈ జీవో గురించి పెదగొల్లపల్లి, ఉమ్మ నపల్లి పొగాకు రైతులను సమావేశపరిచి అవగాహన కల్పిం చడం జరిగి నది అని వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు.

## సీఐకి ఎస్‌టిఆర్ జన్మదిన శుభాకాంక్షలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖాజావలి పుట్టినరోజు సందర్భంగా హనుమం తునిపాడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కనిగిరి సీఐగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విధినిర్వాహణలో సమర్థవంతంగా పనిచేస్తున్నారని ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపు కోవాలని దేవుడు ఆయురారోగ్యా లతో సుఖశాంతులతో చల్లగా ఉండాలని కేకు తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇద్దరు హోంగార్డుల తాత్కాలిక తొలగింపు

**- జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్రమశిక్షణ ఉల్లంఘించిన ఇద్దరు హోమ్ గార్డులను విధుల నుండి తాత్కాలికంగా నిలిపివేసిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. వివరాల్లోకి వెళితే జిల్లాలో సాగే సాగర్ కవచ్ బందోబస్తు కార్యక్రమం నేపథ్యంలో ఒంగోలుకు విధి నిర్వహణ కోసం వచ్చిన పెద్దారవీడు పోలీస్ స్టేషన్‌కు చెందిన హోమ్ గార్డ్ షేక్ యాసిన్, దోర్నాల పిఎస్‌కి చెందిన తంగిరాల ప్రశాంత్ కుమార్, వెలిగండ్ల పిఎస్‌కి చెందిన చెరుకూరి బాల సుబ్రహ్మణ్యం ముగ్గురు ఈనెల 19వ తేదీన రాత్రి ఒంగోలులోని అన్నపూర్ణ లాడ్జ్‌లో విశ్రాంతి కోసం గదిని తీసుకున్నారు. అనం తరం ముగ్గురు కలసి మద్యం తాగి, సిగిరెట్ కాల్చే సమయంలో ప్రశాంత్ కుమార్ మరియు బాల సుబ్రహ్మణ్యం ఇద్దరి మధ్య వాగ్వాదం ఏర్పడి, పరస్పరం తోసివేసుకోవడం, చేతులతో కొట్టుకునే సంఘటన చోటుచేసు కుంది. గొడవ సమయంలో, బాల సుబ్రహ్మ ణ్యం కిందపడటం వల్ల తలకు గాయం అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్పీ వెంటనే అధికారులను విచారణకు ఆదేశించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు క్రమశిక్షణను పాటించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేస్తూ, ఈ ఘటనపై సమగ్ర రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు. ప్రాథమికంగా ముగ్గురు హోమ్ గార్డులను జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు పిలిపించి విచారణ కొనసాగుతోంది. ప్రశాంత్ కుమార్, బాల సుబ్రహ్మణ్యలను విధుల నుండి తాత్కాలికంగా నిలిపివేయటం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ ఘటనపై పూర్తి విచారణ కొనసాగుతుంది. పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది, హోమ్ గార్డులు సహా ప్రతీ ఒక్కరూ విధులు నిర్వర్తించే సమయంలో క్రమశిక్షణ, ప్రవర్తనా నియమాలను కచ్చితంగా పాటించా ల్సిన బాధ్యత ఉందన్నారు. ఎవరైనా నిబం ధన లు ఉల్లంఘించినా, శాఖ ప్రతిష్టకు భంగం కలి గించేలా ప్రవర్తించినా, వారిపై చర్యలు తీసుకో బడతాయని, హోమ్ గార్డులు కూడా పోలీస్ వ్యవస్థలో ఒక భాగమనే ఎస్పీ అన్నారు.

## ఇంటి శుభ్రతే గ్రామశుభ్రతకు మూలం



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో థీమ్-5, గ్రీన్ అండ్ క్లీన్ గ్రామం గురించి నాగులు ప్పలపాడు మం డల పరిధిలో పని చేస్తున్నా హరిత రాయబా రులు, హరిత రక్షకులకు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్‌కు చవటపాలెం గ్రామంలో ప్రత్యేక శిక్షణ, ఒక రోజు, ఒక గ్రామాన్ని చూడ చక్కని గ్రామం ద్వారా పారిశుధ్య పనులు చేశారు. ఎంపీడీవో తేళ్ల రవికుమార్ అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణ అధికారి బి. చిరంజీవి బాపట్ల ఎక్సటెన్షన్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ డి. వెంకటరావు, వైస్ ప్రిన్సిపాల్ పి. పద్మజ స్థానిక యంపిటిసి సభ్యులు ముప్పవరపు సుచిత్ర వీర య్య చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. గ్రామం అంతట పది బృందాలతో నాయకులు, అధికారులు పర్యటించి పరిసరా లను పరిశు భ్రం చేశారు. గ్రామస్తులకు అవగా హన కల్పిం చారు. ప్రజలు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచ డంలో భాగస్వామ్యులు కావాల న్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షు డు తేళ్ల మనోజ్ కుమార్, డిప్యూటీ యంపిడిఓ ఎస్.సునీ ల్ బాబు, సర్పంచ్ కాట్రగడ్డ వనజ, శ్రీనివాస రావు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు ఇంటూరి శ్రీనివా సరావు , గ్రామ పార్టీ అధ్యక్షు లు దొడ్డ సీతారా మయ్య, క్లస్టర్ ఇంచార్జి ఈదర వెంకటకృ ష్ణారావు, చెన్నారెడ్డి శ్రీనివాసరావు, చెన్నారెడ్డి కృష్ణ, కవిల వినోద్, మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, పారిశుద్ధ కార్మికులు, కమ్యూనిటీ రిసోర్స పర్సన్స్ పాల్గొన్నారు.



## చీమకుర్తి బస్టాండ్‌లో ట్రాఫిక్ సమస్య

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి బస్టాండ్లో ఆటోల వల్ల సమస్యలు ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి.ఒంగోలు వెళ్ళే వారికి,పొదిలి వైపు వెళ్ళే బస్సు లకు ఆటంకం కలిగిస్తున్నాయి గతంలోఇక్కడ ఆర్టీసీ సిబ్బంది ఉండి ఆటోలను కట్టడి చేసేవారు. బస్సు షెల్టర్ లో ఆర్టీసీ సిబ్బంది లేకపోవడంతో ట్రాఫిక్ సమస్య మొదటికి వచ్చింది. ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే ఆటోలు అడ్డంగా పెట్టడంతో ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే సాహసం చేసినట్లే. కొత్త గా వచ్చిన సి.ఐ.. అయినా ట్రాఫిక్ సమస్యపై దృష్టి పెట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.



## జన్ శిక్షణ సంస్థాన్ ఉపాధ్యాయులకు సైబర్ మోసాలపై అవగాహన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని సత్యనారాయణపురం, వెంకటేశ్వరనగర్ ప్రాంతాల్లో జన్ శిక్షణ సంస్థాన్ ఉపాధ్యాయులకు ఐటి కోర్ ఇన్స్పెక్టర్ కె.వెంకటేశ్వరరావు ప్రత్యేక సైబర్ భద్రత అవగాహన శిక్షణ అందించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సైబర్ నేరాల గురించి తెలియజేయాలన్నారు. చదువుకోని వారు, చదువుకున్నవాళ్ళు కూడా ఇద్దరూ సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతున్నారన్నారు. ఫేక్ ఎస్ఎంఎస్‌లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం, కొరియర్ పేరుతో మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్టు మోసాలు, తక్కువ డబ్బులు పెట్టుబడి పెడితే అధికంగా డబ్బు ఇస్తామని, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ మరియు తదితర సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రజలు మోసపోకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ శిక్షణతో ఉపాధ్యాయులు గ్రామీణ శిక్షణార్థులకు, యువతకు, విద్యార్థులకు డిజిటల్ భద్రతపై మార్గదర్శకత్వం అందించనున్నారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కె.వెంకటే శ్వర రావు, సబ్ ఇన్స్పెక్టర్ ఏ.శివకృష్ణారెడ్డి, ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం ఎన్‌సిసి జిల్లా కన్వీనర్ హర్షవర్ధన్ ప్రియతమ్ దేవ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.